V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
23-09-2024

సంపుటి : 01 । సంచిక : 141 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



‘మీ వల్లే ఇంతటి గౌరవం వచ్చింది. ఇక్కడికి మీరు సుదూర ప్రాంతాల నుంచి వచ్చారు. మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు. గతంలో ఒక పార్టీ కార్యకర్తగా వచ్చా. ఏ పదవిలో లేనప్పుడు అమెరికాలో 29 రాష్ట్రాలు తిరిగాను. భారత్, అమెరికా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు. నేను అమెరికాకు వచ్చిన ప్రతిసారి రికార్డు తిరగ రాశారు. వైవిధ్యంలో భిన్నత్వాన్ని అర్థం చేసుకుని జీవించడం మన మూలాల్లోనే ఉంది. విలువలే మన బలం. భాషలు అనేకం.. భావం ఒక్కటే.. మీరు అమెరికా-భారత్ అనుసంధాన కర్తలుగా ఉన్నారు. మనం ఎక్కడికెళ్లినా ఒక కుటుంబంలా వ్యవహరిస్తాం’ అని నరేంద్ర మోదీ అన్నారు. 'మోదీ& యూఎస్-ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈమేరకు ప్రసంగించారు.

### బ్రాండ్ అంబాసిడర్లుగా

# ప్రవాస భారతీయులు

## వారి నైపుణ్యాలు, నిబద్ధత సాటిలేనివి

- ప్రతిసారీ పాత రికార్డులను చెరిపేశారు
- పదవుల్లో లేని సమయంలోనే అమెరికాలో 29 రాష్ట్రాల్లో పర్యటించా
- అధ్యక్షుడు జో బైడెన్ ఆత్మీయత, మర్యాద నన్ను కట్టి పడేశాయి
- 'మోదీ& యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

**న్యూయార్క్:** ప్రవాస భారతీయులు ఎల్లప్పుడూ దేశానికి బలమైన బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అమెరికాలోని భారతీయుల నైపుణ్యాలు, నిబద్ధత సాటిలేనివని.. వారు ఇరుదేశాలను అనుసంధానించినట్లు చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. న్యూయార్క్ వేదికగా నిర్వహించిన 'మోదీ& యూఎస్-ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈమేరకు ప్రసంగించారు. తాను ఎటువంటి పదవుల్లో లేని సమయంలోనే అగ్రరాజ్యంలోని దాదాపు 29 రాష్ట్రాల్లో పర్యటించినట్లు ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. ప్రధానిగా అమెరికా పర్యటనల్లో భాగంగా ప్రవాస భారతీయులనుద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాలను ప్రస్తావించారు. ఇక్కడి భారతీయులు ప్రతిసారీ పాత రికార్డులను చెరిపేశారని పేర్కొన్నారు.అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఆత్మీయత, మర్యాద తనను కట్టి పడేశాయని భారత మిగతా2లో...

# రికార్డుల రారాజుకు మరో కీర్తికిరీటం



12

## గిన్నిస్ బుక్‌లోకి చేరిన మెగాస్టార్

- తొలి యాక్టర్‌గా అరుదైన ఘనత
- అమీర్‌ఖాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చిరంజీవి
- నేనెప్పుడూ ఊహించనిది.. డ్యాన్స్‌పై ఆసక్తి వల్లే సాధ్యమైంది: చిరంజీవి

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి సినీఇండస్ట్రీలో రికార్డులకు కేరాఫ్ ఆడ్రస్. సినిమాలకు పదేళ్లు దూరంగా ఉన్నా ఏ మాత్రం క్రేజ్ తగ్గని స్టార్ చిరంజీవి. సినిమాల్లోనే కాదు సేవా కార్యక్రమాల్లోనూ చిరంజీవి మెగాస్టారే.ఫైట్స్, డ్యాన్స్, డైలాగ్స్ ఇలా అన్నింట్లో తనదైన మార్క్ చూపించి ఆల్‌రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రికార్డు రారాజుకు మరో కీర్తి కిరీటం దక్కింది. సినీరంగంలో 150కిపైగా చిత్రాల్లో నటించిన ఆయనకు విభిన్న ఆహార్యం, నటనకుగాను గిన్నిస్‌బుక్‌లో చోటు లభించింది.



### టెర్రరిజం అంతమయ్యే వరకు


## పాక్‌తో చర్చల్లేవ్!

- ఆర్టికల్ 370ని ఎవ్వరూ తిరిగి తీసుకురాలేరు
- ప్రజలపై రాళ్లు రువ్విన వారికి కారాగారం నుంచి విముక్తి కల్పించేది లేదు
- కొండ ప్రాంతాల్లో నివసించే వారికి రిజర్వేషన్ కల్పిస్తాం
- జమ్మూ ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

2

## అపవిత్రం చేసినవారిని వదిలిపెట్టబోం

- తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు
- లడ్డూతయారీలో కల్తీనెయ్యి వాడకంతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు
- తప్పులు చేసే వారికి స్వామివారు శిక్షలు వేస్తారు
- తిరుమలలో గోవింద నామస్మరణే వినపడాలని ఆదేశాలిచ్చాం
- కూటమి అధికారం చేపట్టగానే తిరుమల నుంచే ప్రక్షాళన మొదలు పెట్టాం
- ఉండవల్లి నివాసంలో ఏపీ సీఎం చంద్రబాబు



2

## డబ్బు సంపాదించడానికి కాదు.. దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా

- నన్ను అవినీతిపరుడిగా నిరూపించేందుకు మోదీ కుట్ర
- పదేళ్లుగా నిజాయితీతో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపా
- మా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు
- ‘జనతాకీ అదాలత్’ కార్యక్రమంలో అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలు: అరవింద్ కేజ్రీవాల్



2

# దసరా బోనస్ కాదు.. బోగస్

## లాభాల్లో వాటా 20 శాతానికి మించలేదు

- 33 శాతం వాటా ఇస్తే ఒక్కొక్కరికి రూ.3.70 లక్షల లాభం రావాలి
- సింగరేణి ప్రైవేటీకరణకు బీజేపీ ప్రయత్నం
- కాంగ్రెస్ దానికి సహకరిస్తోంది.
- అడ్డుకునేందుకు అందరూ ముందుకు రావాలి
- కార్మికులకు బీఆర్ ఎస్ అండగా ఉంటుంది
- బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శలు

**విశ్వంభర, హైదరాబాద్:** సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదు.. బోగస్ అని బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో సింగరేణి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో లాభాల్లో వాటా 20 శాతానికి మించలేదని చెప్పారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సింగరేణి ప్రైవేటీకరణ ప్రక్రియను అడ్డుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు."అధికారంలోకి మిగతా2లో...



## స్థానిక ఎన్నికలే తొలి సవాల్

- సత్తా చాటకుంటే భవిష్యత్తు ఎన్నికల్లో నో టికెట్
- గాంధీ భవన్ సమీక్షలో నూతన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



8

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 115 | రిటైల్ ₹ 137 |
| స్కిన్ ₹ 199 | స్కిన్ లెస్ ₹ 226 |

### 8 ఎకరాల భూమి

## స్వాధీనం

- ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాలను కూల్చివేశాం
- హెచ్ఎండీఏ పరిధిలోని మూడు ప్రాంతాల్లో కూల్చివేతలు
- ప్రకటన విడుదల చేసిన హైడ్రా



2

## హైడ్రాకు వ్యతిరేకం కాదు

- నిష్పాక్షికంగా కూల్చివేతలు జరగాలి
- వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కి కట్టుబడి ఉన్నాం
- కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకత
- అవినీతిలో కూరుకుపోయింది
- అమృత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుంది: సంజయ్



2

## పొన్నంకు గుర్తులేకపోయినా.. కరీంనగర్ రైతులకు తెలుసు

- ఎల్లంపల్లిని వినియోగింలోకి తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం
- కాళేశ్వరం ద్వారా 20,33,572 ఎకరాలకు సాగునీరు
- అసెంబ్లీ వేదికగా మంత్రి ఉత్తమే ప్రకటించారు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీశ్ రావు



8

## యాదాద్రి లక్ష్మీ నరసింహుని దర్శించుకున్న మంత్రులు

తుమ్మల, కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు



2

## హైడ్రాకు వ్యతిరేకం కాదు

**విశ్వంభర, కరీంనగర్:** అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంన గర్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. అమృత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కోరుకుపోయిందని, కొంతమంది కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుందన్నారు. హైడ్రాకి వ్యతిరేకం కాదని నిస్పాక్షికంగా కూల్చివేతలు జరగాలన్నారు. తిరుమల లడ్డు కల్తీ వివాదంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా దృష్టి సారించారని అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.


## డబ్బు సంపాదించడానికి కాదు..
## దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా

**ఢిల్లీ:** తనను అవినీతిపరుడిగా నిరూపించేందుకు ప్రధాని మోదీ కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తనపై గెలవాలంటే తన నిజాయితీపై దాడి చేయాలని మోదీ భావించారంటూ మండిపడ్డారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన 'జనతాకీ అదాలత్' కార్యక్రమంలో అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోదీ మాపై కుట్ర పన్నారు. నన్ను, (ఆప్ నేత) మనీష్ సిసోడియా అవినీతిపరుడని నిరూపించేందుకు కుట్ర పన్నారు. మా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు' అని అన్నారు. కాగా, తాను గత పదేళ్లుగా నిజాయితీతో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపానని అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. తనపై గెలవాలంటే తన నిజాయితీపై దాడి చేయాలని ప్రధాని మోదీ భావించారని విమర్శించారు. 'సీఎం కుర్చీపై ఆకలి లేకపోవడం వల్లే రాజీనామా చేశా. డబ్బు సంపాదించడానికి కాదు, దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా' అని అన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన తాను మరికొద్ది రోజుల్లో సీఎం అధికార నివాసం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. పదేళ్లపాటు సీఎంగా ఉండి కూడా ఢిల్లీలో తనకు సొంత ఇల్లు లేదన్నారు. మరోవైపు బీజేపీ తనను అవినీతిపరుడని అనడంతో బాధపడ్డానని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. 'అరవింద్ కేజ్రీవాల్ నిజాయితీ లేనివాడైతే ప్రజలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు బస్సు చార్జీలు ఉచితంగా ఇచ్చేవాడా? పిల్లల కోసం స్కూళ్లు కట్టించేవాడా? ఆసుపత్రుల్లో వైద్యం ఉచితంగా అందించేవాడా?' అని ప్రశ్నించారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, వారు ఏ రాష్ట్రంలోనైనా ఉచిత విద్యుత్తు లేదా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా? అని నిలదీశారు. 'నేను దొంగనా? లేదా కేజ్రీవాల్‌ను జైలుకు పంపిన వ్యక్తులు దొంగలా?' అని ప్రశ్నించారు.

## అపవిత్రం చేసినవారిని వదిలిపెట్టబోం

**విశ్వంభర, అమరావతి:** వైసీపీ ఐదేండ్ల పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసినట్లుగానే పవిత్రమైన తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేశారని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ఆరోపించారు. ఉండవల్లి నివాసంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. తిరుమల కొండపై ఉన్న నిబంధనలన్నీ పక్కనపెట్టి పాలన కొనసాగించారని దుయ్యబట్టారు.తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని వైసీపీపై మండిపడ్డారు.టీటీడీ పాలక మండలి సభ్యుల నియామకాన్ని ఇష్టారీతిన జరిపారని, అనామకులకు అవకాశాలు కల్పించారని ఆరోపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలోనూ కల్తీ నెయ్యిని ఉపయోగించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. తప్పులు చేసే వారిని స్వామివారు ఎప్పటికప్పుడు శిక్షలు వేస్తారని పేర్కొన్నారు.ఇప్పటివరకూ పాలకులెవ్వరూ తిరుమల పవిత్రత దెబ్బతీసే సాహసం చేయలేదని వివరించారు. వైసీపీ ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతూ వ్యవస్థలను చక్కబెడుతున్నామని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ నాయకులు నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారిందని విమర్శించారు. కూటమి అధికారం చేపట్టగానే తిరుమల నుంచే ప్రక్షాళన మొదలు పెట్టామని, తిరుమలలో గోవింద నామస్మరణే వినపడాలనే సంకల్పంతో అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

## 8 ఎకరాల భూమి స్వాధీనం



**విశ్వంభర, హైదరాబాద్:** హెచ్ఎండీఏ పరిధిలోని మూడు ప్రాంతాల్లో ఆదివారం కూల్చివేతలు చేపట్టినట్లు హైడ్రా వెల్లడించింది. సుమారు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. కేవలం వ్యాపారం కోసం నిర్మించిన భవనాలను మాత్రమే కూల్చివేసినట్లు పేర్కొంది.కూకట్పల్లి నల్లచెరువులో అనధికార షెడ్లను కూల్చివేసినట్లు తెలిపింది. " నల్లచెరువులోని సర్వే నంబర్ 66, 67, 68, 69లోని మొత్తం 16 వాణిజ్య షెడ్లు, ప్రహరీ గోడలు కూల్చాం. నాలుగు ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నాం" అని హైడ్రా అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలంలోనూ ఆక్రమణలను కూల్చివేసినట్లు హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన భవనాలను కూల్చివేసినట్లు చెప్పారు.66 కిష్టారెడ్డిపేటలోని సర్వేనంబర్ 164లో 3 భవనాలు కూల్చేశాం. వాణిజ్యపరంగా వినియోగిస్తున్న ఐదంతస్తుల భవనాన్ని కూల్చేశాం. ఒక ఎకరం ప్రభుత్వం స్థలం స్వాధీనం చేసుకున్నాం. పటేల్ గూడలో 25 అక్రమ నిర్మాణాలను కూల్చివేశాం. సర్వేనంబర్ 12/2, 12/3లోని 25 నిర్మాణాలను కూల్చివేశాం. 3 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నాం" అని హైడ్రా అధికారులు వెల్లడించారు.

## బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రవాస భారతీయులు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం న్యూయార్క్ లో యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్ కార్యక్రమంలో ప్రవాస భారతీయులనుద్దేశించి మోదీ మాట్లాడారు. ఇండో-అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు దేవీశ్రీ ప్రసాద్ తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధాని మోదీ ఈనెల 23న న్యూయార్క్ లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్పుద్దేశించి ప్రసంగించనున్నారు.

# టెర్రరిజం అంతమయ్యే వరకు పాక్‌తో చర్చల్లేవ్!

**శ్రీనగర్:** ఉగ్రవాదం అంతం అయ్యే వరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. రద్దు అయిన 370 అధికరణాన్ని తిరిగి తీసుకువస్తామన్న ప్రతిపక్షాల ప్రకటనలపై షా తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాల వైఖరిని వ్యతిరేకించారు. అంతేకాకుండా రాళ్లు రువ్వేవాళ్లను జమ్ముకశ్మీర్‌లో ఎప్పటికీ విడుదల చేయబోమని అన్నారు. ఈ మేరకు ఆదివారం రాజౌరీ జిల్లా నౌషేరాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. "ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. ఫరూక్ సాబ్, ఆర్టికల్ 370ని ఎవరూ తిరిగి తీసుకురాలేరు. ఇప్పుడు, బంకర్లు అవసరం లేదు. ఎందుకంటే ఎవరూ బుల్లెట్లు కాల్చడానికి ధైర్యం చేయలేరు. అక్కడి నుంచి బుల్లెట్ వస్తే, ఆ బుల్లెట్‌కు జవాబు బుల్లెట్లతో చెబుతాము. వాళ్లు షేక్ అబ్దుల్లా జెండాను తిరిగి తీసుకురావాలనుకుంటున్నారు. జమ్ముకశ్మీర్‌లో త్రివర్ణ పతాకం మాత్రమే రెపరెపలాడుతోంది. ఇక్కడ 30ఏళ్లుగా ఉగ్రవాదం కొనసాగింది. ఈ 30 ఏళ్లలో 3000 రోజులు కర్ఫ్యూ విధించారు, 40,000 మంది మరణించారు. ఆ రోజుల్లో మీరు ఎక్కడ ఉన్నారు ఫరూక్



సాబ్? కశ్మీర్ కాలిపోతున్నప్పుడు, ఫరూక్ సాబ్ లండన్‌లో హాయిగా సెలవు ఎంజాయ్ చేశారు" అని షా తీవ్రంగా విమర్శించారు.

**మేం అలా చేయం!..**

"కొందరు పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని బలంగా కోరుకుంటున్నారు. కానీ, ఉగ్రవాదం అంతమయ్యే వరకు వారితో ఎలాంటి చర్చలు జరిపేది లేదు. దేశంపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను జైలు నుంచి విడుదల చేయాలని వారు (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) కోరుకుంటున్నారు. కానీ, మోదీ సర్కార్ అలా ఎన్నటికీ చేయదు. భారత ప్రజలపై రాళ్లు రువ్విన వారికి కారాగారం నుంచి విముక్తి కల్పించేది లేదు" అని షా మరోసారి స్పష్టం చేశారు.

### 'వారికి రిజర్వేషన్ కల్పిస్తాం'

విపక్షాలు లేవనెత్తిన రిజర్వేషన్ అంశాన్ని అమిత్ షా తన ప్రసంగంలో ప్రస్తావించారు. కాంగ్రెస్, ఎన్‌సీపీ, పీడీపీ కొండ ప్రాంతాల్లో నివసించే వారికి రిజర్వేషన్లను తీసేశారని, అయినా మోదీ వారికి రిజర్వేషన్ కల్పించేలా చేస్తున్నారని అన్నారు. "కొండ ప్రాంత ప్రజలకు రిజర్వేషన్ కల్పించినప్పుడు. 'మీ రిజర్వేషన్ తీసేస్తారు' అని ఫరూఖ్ సాబ్ ఇక్కడి గుర్జర్ సోదరులను రెచ్చగొట్టడం మొదలుపెట్టారు. గుజ్జర్ బకర్వాల్ రిజర్వేషన్ ఒక్క శాతం కూడా తగ్గించబోమని రాజౌలీలో మేము హామీ ఇచ్చాము. ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాము. కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీ మీ రిజర్వేషన్ హక్కులను ఏళ్ల తరబడి హరించాయి" అని అమిత్ షా మండిపడ్డారు.




# స్వచ్ఛమైన స్నేహానికి నిదర్శనం
# కరీంనగర్ బ్రదర్స్

### పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్





**కరీంనగర్ :** స్వచ్ఛమైన స్నేహానికి మాడిశెట్టి గోపాల్, కేఎస్ అనంతాచార్యులు నిదర్శనమని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఇద్దరూ గాఢమైన స్నేహాన్ని కొనసాగిస్తూ ఒకే అభిరుచితో సాగడం అందరికీ ఆదర్శమన్నారు. ఇప్పుడు ఇద్దరూ కలిసి 'మేము' పేరుతో కవితా సంకలనం వెలువరించడం అభినందనీయం అన్నారు. ఆదివారం ఈ సంకలనాన్ని ఆయన ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ పుస్తకాన్ని గోపాల్, అనంతాచార్యులు శ్యాంప్రసాద్ లాల్ కు అంకితం చేశారు. కరీంనగర్ ఫిల్మ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ కవులు నలిమెల భాస్కర్, గండ్ర లక్ష్మణ్ రావు, అన్నవరం దేవేందర్, నంది శ్రీనివాస్, కలువకుంట రామకృష్ణ తదితరులు ప్రసంగించారు. కవిత్వంలో, వ్యాఖ్యానంలో గోపాల్, అనంతాచార్యులు ఖండాంతర ఖ్యాతి గడించారని, కరీంనగర్ బ్రదర్స్ గా గుర్తింపు పొందారని వక్తలు అన్నారు. వ్యాఖ్యానం అంత సులభం కాదని, కవిత్వం, కళలన్నింటిపై సంపూర్ణ సాధికారత ఉండాలన్నారు. విస్తృతంగా అధ్యయనం చేసి ఉండటమే కాకుండా సమయోచితంగా వాటిని ఉపయోగించగలిగే నైపుణ్యం ఉండాలన్నారు. చమత్కారంతో సభికులను ఆకట్టుకునే చాతుర్యం ఉండాలన్నారు. ఈ అన్ని విషయాల్లో గోపాల్, అనంతాచార్యులు పట్టు సాధించి రాష్ట్రంలోనే ప్రముఖ వ్యాఖ్యతలుగా ఎదిగారని వక్తలు కొనియాడారు. ఇద్దరూ ఒకేసారి ఉద్యోగ విరమణ చేసి, నెల రోజుల్లోనే కవితా సంపుటి వెలువరించడం అభినందనీయమన్నారు. సీనియర్ పాత్రికేయుడు, విశ్వంభర దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ రావికంటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గాజుల రవీందర్ పుస్తక సమీక్ష చేశారు. గోపాల్, అనంతాచార్యుల డిగ్రీ ఫ్రెండ్స్, ఎస్ పీ ఫ్రెండ్స్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ, సాహితీ సంస్థల వారు ఈ సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు.

# ప్రతిధ్వనించిన గరీబోడి ఆవేదన..రోదన

### రేవంత్ రెడ్డి మీకిది న్యాయమా?

- ఇట్లా చేస్తావనుకోలే..
- మా కోడలు ఐదు నెలల గర్భవతి ఉన్నఫళంగా వెళ్లమంటే ఎక్కడికి వెళ్లాలి
- సామాన్లు తీసుకునే టైం కూడా ఇస్తలేరు..
- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న హైడ్రా బాధితులు





**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా కూల్చివేతలపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా కూల్చివేతలతో కూకట్‌పల్లి, అమీన్‌పూర్ ప్రాంతాలన్నీ ఆదివారం గరీబోడి ఆవేదన.. రోదనలతో ప్రతిధ్వనించాయి. ఇంత అన్యాయమా రేవంత్ రెడ్డి?మీరు వస్తే బాగుంటుందని నేను కూడా మీకు ఓటేసిన. కానీ, ఇట్లా చేస్తావనుకోలే. సామాన్లు తీసుకునేందుకు మాకు కొంత టైం ఇవ్వండి. మా కోడలు ఐదు నెలల గర్భవతి ఉన్నఫళంగా వెళ్లమంటే ఎక్కడికి వెళ్లాలని ఓ మహిళ బోరున విలపిస్తూ ప్రభుత్వాన్ని వేడుకున్నదృశ్యం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది. నిరాహార దీక్ష చేసి కేసీఆర్ నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తే.. అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి పేదలను పీడిస్తున్నారంటూ.. బాధితులు గగ్గోలు పెట్టారు. తమ బతుకులు రోడ్డుపై పడుతున్నా.. ముఖ్యమంత్రి కనికరించడం లేదని కన్నీరుపెట్టుకున్నారు. కనీసం సామాన్లు తీసుకునే టైం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది అసలు ఏ మాత్రం కరెక్ట్ కాదు.. ఇది అధికారుల తప్పే. వాళ్లు కట్టడానికి అసలు పర్మిషన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. అకారణంగా కూల్చివేసి మా కుటుంబాల్ని రోడ్డున పడేశారని విలపిస్తున్నారు. వారి రోదనలు అరణ్య రోదనలు గానే మిగిలిపోతున్నాయి. కాగా, హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లిలోని నల్లచెరువులో ఆక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

## దసరా బోనస్ కాదు.. బోగస్

**(మొదటి పేజీ తరువాయి)**

వచ్చిన తొలి ఏడాదే సింగరేణిలో రూ.1,060 కోట్ల లాభాలు తీసుకొచ్చాం. 2014- 15లో 102 కోట్లకు పైగా కార్మికులకు ఇచ్చాం. 2018-19లో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయి. ఆ ఏడాది ఒక్కో కార్మికుడికి రూ. లక్ష ఇచ్చాం. 2014లో రూ.17 వేలు ఇస్తే.. పదేళ్లలో లాభాలు పెంచి 2023 నాటికి 1.60 లక్షలు అందజేశాం. ప్రభుత్వం శనివారం ప్రకటించింది దసరా బోనస్ కాదు.. బోగస్. దీంతో ఒక్కో కార్మికుడికి రూ.1.80 లక్షల నష్టం కలిగే పరిస్థితి వచ్చింది. దీనిపై సీఎం నేరుగా సమాధానం చెప్పాలి. డిప్యూటీ సీఎం రూ.4,701కోట్ల లాభాలు వచ్చాయని చెప్పారు. అందులో 33 శాతం వాటా (రూ.1,551కోట్లు) కార్మికులకు ఇచ్చామన్నారు. కార్మికుడికి 33 శాతం వాటా ఇస్తే ఒక్కొక్కరికి రూ.3.70 లక్షల లాభం రావాలి. కానీ ప్రభుత్వం రూ.1.90లక్షలు మాత్రమే బోనస్ గా ప్రకటించడాన్ని ఎలా చూడాలి? 16.2శాతం లాభాల్లో వాటాగా ఇస్తూ 33 శాతం అని ఇదా? కేంద్రంలో ఉన్న బీజేపీ సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తోంది.. కాంగ్రెస్ దానికి -సహకరిస్తోంది. కార్మికులకు బీఆర్ ఎస్ అండగా ఉంటుంది." అని కేటీఆర్ అన్నారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహుని దర్శించుకున్న మంత్రులు

**విశ్వంభర, యాదాద్రి భువనగిరి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు మంత్రులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అధికారులు స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర ప్రజలతో పాటు దేశప్రజలపై లక్ష్మీనరసింహస్వామి దీవెనలు ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు మంత్రులు ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


## కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

**నివాసముంటున్నవారిని ఖాళీచేయించిన రెవెన్యూ, పురపాలక, పోలీసు శాఖల అధికారులు**



**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూకట్పల్లి నల్లచెరువులోని ఆక్రమణలను హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. చెరువు మొత్తం విస్తీర్ణం 27 ఎకరాలు కాగా.. దీనిలో ఎస్టీఎల్, బఫర్లోన్లో 7 ఎకరాలు ఆక్రమణకు గురైంది. బఫర్లో జోన్లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు నిర్మించారు. ఎఫ్ఎల్లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి. నివాసం ఉన్న భవనాలను మినహాయించి 16 షెడ్లను హైడ్రా కూల్చివేస్తోంది. కూల్చివేతల నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు.సంగారెడ్డి జిల్లాలోని అమీన్పూర్ పురపాలక పరిధి పటేల్గూడ గ్రామానికి చెందిన 12వ నెంబరు ప్రభుత్వ సర్వే నెంబర్లో ఉన్న అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేశారు. దీనిపై గత మూడు రోజులుగా నోటీసులు జారీ చేశారు. 14 విల్లాలను తొలగించే కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే ఇళ్లలో నివాసమున్న కుటుంబ సభ్యులను రెవెన్యూ, పురపాలక, పోలీసు శాఖల అధికారులు ఖాళీ చేయించారు. అనంతరం కూల్చివేశారు. ఇళ్లను ఖాళీ చేయించడంతో కొందరు స్థానికులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు కిష్టారెడ్డిపేట గ్రామ పరిధి 164 సర్వే నంబర్లో 3 బహుళ అంతస్తుల భవనాల కూల్చివేత పనులు సాగుతున్నాయి.

## 'వారు ప్రేమ దుకాణంలో, ద్వేషం అమ్ముతారు'



**విశ్వంభర, శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లోని బర్నాయ్‌లో జరిగిన బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, విపక్షాలపై ధ్వజమెత్తారు. విపక్షాలను ఉద్దేశించి, వారు ప్రేమ దుకాణంలో, ద్వేషం సామాన్లు అమ్మే పని చేస్తారని విమర్శించారు. "వారు(విపక్షాలను ఉద్దేశించి) రెండు కులాలు గొడవపడేలా చేస్తారు. వారు అనుకున్నది సాధించేందుకు సమాజాన్ని విభజిస్తారు. ఇవి దేశ వ్యతిరేక శక్తులు. ఎన్‌సీ, కాంగ్రెస్ పాకిస్థాన్ రక్షణ మంత్రి నుంచి సర్టిఫికెట్ అందుకున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలో దేశం పురోగతి సాధించింది. అవినీతి అంతమైంది" అని నడ్డా అన్నారు. మరోవైపు పూంచ్‌లో జరిగిని ఎన్నికల సభలో మాట్లాడిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ ఎన్నికలపైనే అందరి దృష్టి ఉందని చెప్పారు. జమ్ముకశ్మీర్‌లో 58శాతానికి పైగా, లద్దాఖ్‌లో 82శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదైందని, ఇది జమ్ముకశ్మీర్ మారుతోంది అనేందుకు పెద్ద సూచన అని చెప్పారు.

## గద్దర్, జహీర్ అలీఖాన్ స్ఫూర్తితో

# సమాజ సేవలో ముందుకు సాగాలి

○ ప్రొఫెసర్ కోదండరాం



**విశ్వంభర, ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్‌టీయూ భవన్లో జరిగిన "ప్రజా యుద్ధనౌక గద్దర్ మరియు సియాసత్ ఎడిటర్ జహీర్ అలీ ఖాన్" గార్ల సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా టి.జే.ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, "గద్దర్ పాటలు, నాటకాలు, ప్రదర్శనలు తెలంగాణ సమాజానికి ఒక దిక్సూచి లాంటివి. ఆయన పాడితే కూలీలు, రైతులు, ఆదివాసీలు, కార్మికులు, నగర జీవితంలో పనిచేసే వారి దాకా అందరూ ఆయనతో పాడారు. గద్దర్ మాటల్లో నిజాయితీ, త్యాగం, సమాజం కోసం జీవించడం ప్రతిసారీ కనిపించేది. గద్దర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే," అన్నారు.

"హైదరాబాద్‌లో మత ఘర్షణలు తారస్థాయికి చేరిన సందర్భంలోనే గద్దర్ అండర్‌గ్రౌండ్ నుంచి బయటికి వచ్చి తన పాటలతో ముస్లిం సమాజంలో స్పృహ తీసుకువచ్చారు. 'అన్నదమ్ముల్లా కలిసుండాలంటూ' ప్రతిమాలాడారు. ఇదే సమయంలో, మరోవైపు జహీర్ అలీ ఖాన్ గారు మత ఘర్షణలకు వ్యతిరేకంగా కార్యాచరణలో ముందుండి పనిచేశారు. వారి బంధం అప్పటినుంచి విడదీయరానిదిగా మారింది," అని పేర్కొన్నారు.

"జహీర్ అలీ ఖాన్ సేవాగుణం అపారమైనది. సియాసత్ పత్రికను నడుపుతూనే పేదలకు ఎప్పుడూ సహాయం చేసేవారు. సియాసత్ కార్యాలయం పేద ప్రజలకు ఆశ్రయంగా ఉండేది. ఆయన మరణం తరువాత జరిగిన ఒక సమావేశంలో, ఎక్కడెక్కడి ప్రజలు ఆయన తమకు చేసిన సహాయాలను గుర్తుచేసుకోవడం మనసును కదిలించింది," అని ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు.

"వారి ఇద్దరి మరణం ఒకే రోజున జరగడం దురదృష్టకరం. గద్దర్, జహీర్ అలీ ఖాన్ గారు నమ్మిన విలువల కోసం చివరి వరకు నిలబడ్డారు. వారి స్ఫూర్తితో మనం సమాజ సేవలో అంకితభావంతో ముందుకు సాగాలి," అని ఆయన పిలుపునిచ్చారు.

# హిందుత్వంపై వ్యంగాస్త్రాలు వద్దు

హిందూ విశ్వాసాల పై నమ్మకం లేని వ్యక్తులు తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం వివాదంలో తలదూర్చడం ఏ మాత్రం క్షమార్హం కాదని వీహెచ్‌పీ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి అన్నారు. తిరుపతి లడ్డు ప్రసాదం కలుషితంపై నటుడు ప్రకాష్ రాజ్ వ్యంగంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. చిన్న విషయాన్ని పెద్దది చేసి, ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయవద్దు అంటూ ప్రకాష్ రాజ్ మాట్లాడడం తగదని ఆదివారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం విషయంలో కవ్వింపు చర్యలకు దిగి పరువు తీసుకోవద్దని ఘాటుగా స్పందించారు. ఇది రాజకీయ విమర్శలకు సంబంధించిన అంశం కాదని హితవు పలికారు.

తప్పును కప్పిపుచ్చే విధంగా మాట్లాడటం తప్పును ఒప్పుకున్నట్టే అవుతుందనీ, అదేవిధంగా దోషులకు మద్దతిస్తున్నట్టు అర్థం చేసుకోవాల్సి వస్తుందనీ ఆయన పేర్కొన్నారు. హిందూ దేవి దేవతలపై విశ్వాసం లేని వ్యక్తులు అసలు ఈ విషయంలో ఎందుకు మాట్లాడాలని నిలదీశారు. మరి కొంతమంది మాట్లాడుతూ కల్తీ చేస్తే ఏమవుతుంది.. లడ్డు ప్రసాదం తిన్న వారు ఎవరైనా చనిపోయారా అంటూ మాట్లాడటంపై ఆయన తీవ్రంగా స్పందించారు. హిందువుల విశ్వాసాలు నచ్చకపోతే మౌనంగా ఉండవచ్చు. కానీ వ్యంగంగా, ఎగతాళి చేసే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రముఖులుగా చలామణి అవుతున్న పెద్దలు హిందుత్వం పై విమర్శలు చేస్తే తగిన రీతిలో జవాబు చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని బదులిచ్చారు.

**పవన్ కళ్యాణ్ కు మద్దతు**

దేశవ్యాప్తంగా సనాతన ధర్మ బోర్డును ఏర్పాటు చేసి, దాని ద్వారానే హిందూ దేవాలయాల నిర్వహణ కొనసాగాలనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిప్రాయానికి విశ్వహిందూ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బాలస్వామి ప్రకటించారు. హిందూ దేవాలయాలపై ఎండోమెంట్ పెత్తనం అవసరం లేదని, అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తరహాలోనే హిందూ దేవాలయాల నిర్వహణ హిందువులకే అప్పగించాలనేది తాము ఎప్పటినుంచో డిమాండ్ చేస్తూ వస్తున్నామని గుర్తు చేశారు. దేవుళ్ల పై విశ్వాసం లేని వ్యక్తులు ఈవోలుగా, బోర్డు చైర్మన్ లు గా ఉండటం హిందుత్వానికి తీరని ద్రోహం చేసినట్లు అవుతుందని ఆయన వివరించారు.



- పగుడాకుల బాలస్వామి
ప్రచార ప్రముఖ్, విశ్వహిందూ పరిషత్
తెలంగాణ రాష్ట్రం
ఫోన్ : 9912975753

## ఈ తరం యువత

# ప్రపంచ శాంతి సాహిత్యాన్ని విస్తరించాలి

○ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచశాంతి కవి సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కవి,రచయిత కేవీఎల్, డా.డీ.సుధాకర్, జి.రఘుపాల్




**విశ్వంభర, హైదరాబాద్ :** భూగోళం మీద యుద్ధం మదాన్ని, సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టేందుకు శక్తివంతమైన యువతరం ముందుకు రావాలని నవతరం సాహిత్య ఉద్యమంలో భాగంగా ప్రపంచ శాంతి సాహిత్యాన్ని విస్తరించే కృషి చేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ నేత ఎక్స్ ఎమ్మెల్సీ కే యాదవ రెడ్డి, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ డి సుధాకర్, తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె వి ఎల్ రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు జి రఘుపాల్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో కవి రచయిత కేవీఎల్ దక్షిణ ఆదివారం ప్రపంచశాంతి కవి సమ్మేళనం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులు హాజరై ప్రపంచ శాంతి గురించి కవితలను వినిపించారు , ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ఉన్మాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని ,పలస్తీనాలో జరుగుతున్న యుద్ధాలను , ఉక్రెయిన్, రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఖండించారు. ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా ఈరోజు ప్రపంచ శాంతి దినోత్సవం అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్ ఓ జాతీయ ,రాష్ట్ర నాయకులు, నాయకులు కవులు పాల్గొన్నారు.యాదవ రెడ్డి మాట్లాడుతూ కవులు తమ కవిత్వం ద్వారా సమాజాన్ని మార్చగలిగే శక్తివంతులని అన్నారు అంతర్జాతీయంగా జాతీయంగా జరుగుతున్నటువంటి పరిణామాలను కవులు గ్రహించి రచనలు చేయాలని శాంతి శ్రేయస్సు గురించి ముందుకు రావాలని అన్నారు. డాక్టర్ డి .సుధాకర్ మాట్లాడుతూ దేశంలో ప్రపంచంలో ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని యుద్ధాల నివారించాలని అన్నారు. యువత రీల్స్ షూటింగ్లో టైం వృధా చేస్తూ ప్రమాదాల గురవుతున్నారన్నారు. రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవియల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం సెప్టెంబర్ 21న నిర్వహించబడ్డదని ఈ సందర్భంగా ఈ ఉద్యమంలో కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న వారిని సన్మానించుకోవడం జరిగిందని తెలియజేశారు ఇటీవల రమేష్ చంద్ర పీస్ అవార్డును పొందిన కే యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు రఘుపాల్ జి, వెంకటరామిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉభేదులకొత్వలను అధ్యక్షుడు సుధాకర్ ను సమావేశంలో సన్మానించడం జరిగిందని కేపీఎల్ తెలియజేశారు .కవి సమయంలో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను ఈ కార్యక్రమంలో ఐప్స్ నాయకులు ఏ రామరాజు, జెకె శ్రీనివాస్, డిజి నరేంద్ర ప్రసాద్ కమలారెడ్డి ,ఖలీల్, సీఎం శెట్టి, ఇరుగు శ్రీధర్ ,పి ఎస్ ఎన్ మూర్తి, శ్రీ రామచంద్ర రెడ్డి బండారు సుజాత ,ఎస్ విజయభాస్కర్. అన్వర్ భాష, అహ్మద్ ఇక్బాల్ , హర్షద్ అహ్మద్, తంగిరాల చక్రవర్తి, కందికట్ల శ్రీనివాస్, రామారావు, కవిరాజ్, లలిత, గజ్వేల్లి తదితరులు ప్రపంచ శాంతి పై కవితలు చదివి వినిపించారు.




### చిరంజీవిని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్ :** తన నటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనేకాక.. ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న కొణిదెల చిరంజీవిగ ఈ రోజు “గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్” లో చోటు దక్కించుకోవడం గర్వకారణం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

156 చిత్రాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు చిరంజీవి కి అరుదైన గౌరవం దక్కిందని ఆయన అభినందించారు. స్వయంకృషితో అత్యున్నత శిఖరాలను చేరుకున్న చిరంజీవిని యువత ఆదర్శంగా తీసుకొవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

### ఆర్టీసీ క్రాస్ రోడ్డులో మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభం



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాదు నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్ లో మాంగళ్య షాపింగ్ మాల్ 20వ స్టోర్ ను సినీ నటి కీర్తి సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి కీర్తి సురేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అధునాతన కలెక్షన్స్ తో అతిపెద్ద షాపింగ్ షాపింగ్ మాల్ గా అవతరించిందనీ ఈ స్టోర్ ను నేను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పట్టు ఫ్యాన్సీ కంచి, ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు, అధునాతన కలెక్షన్స్ తో కిడ్స్, మెన్స్ అండ్ ఉమెన్ కు సంబంధించి వివాహాది శుభకార్యములకు ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు పి ఎన్ మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు 20 స్టోర్ లు ప్రారంభించామన్నారు. మరో వారంలో హైదరాబాద్ నగరంలో నార్సింగ్, మణికొండ లో ప్రారంభించబోతున్నామన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తొడపనూరి అరుణ్ కుమార్, కార్తీక్, విశాల్, వరుణ్, ఫణి, సాయి పాల్గొన్నారు. అందాల తార సినీనటి కీర్తి సురేష్ చూడడానికి అభిమానులు బారులు తీరారు. కీర్తి సురేష్ అభిమానులను చూసి సందడి చేసింది.






# బహుముఖ ప్రజ్ఞాశాలి బాపిరాజు



అడివి బాపిరాజు బహుముఖ ప్రజ్ఞాశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, కళాకారుడు, నవలాకారుడు, కవి, కథకుడు, గాయకుడు, నాటక కర్త. చిత్ర లేఖకుడు, కళాదర్శకుడు, జర్నలిస్ట్, న్యాయవాది. చిన్నతనం నుంచే సాహిత్యంపై ఆసక్తి చూపేవాడు. బాపిరాజు పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో అక్టోబర్ 8, 1895 న ఒక నియోగి బ్రాహ్మణ కుటుంబములో కృష్ణయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించాడు. భీమవరం హైస్కూలులో చదివి, రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ లో బి.ఏ చదివి, మద్రాస్ లా కాలేజ్ లో బి.ఎల్ పట్టం పొంది, కొంతకాలం న్యాయవాద వృత్తి నిర్వహించిన తరువాత తన ఇతర వ్యాసంగాలలో కృషిని సాగించడానికి ఆ పనిని విరమించాడు. 1922 లో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అరెస్టయినాడు. తన జైలు జీవితానుభవాలను తొలకరి అనే నవలలో పొందుపరచాడు. చిత్రకళా విద్యార్థిగా ఆంధ్ర జాతీయ కళాశాలలో ప్రమోదకుమార ఛటోపాధ్యాయ శిష్యత్వం పొందాడు. తెలుగు దినపత్రిక మీజాన్ సంపాదకునిగా పనిచేశాడు. తరువాత విజయవాడ ఆకాశవాణి రేడియో కేంద్రంలో సలహాదారునిగా ఉన్నాడు. 'నవ్య సాహిత్య పరిషత్' స్థాపించినవారిలో బాపిరాజు ఒకడు. చిత్రకళను నేర్పడానికి గుంటూరులో ఒక ఫౌండేషన్ ప్రారంభించాడు.

భీమవరంలో న్యాయవాద వృత్తి చేస్తూ నారాయణరావు అనే సాంఘిక నవల రాశాడు. ఈ నవలకు ఆంధ్రవిశ్వకళా పరిషత్తు వారి బహుమతి లభించింది. 1934 నుంచి 1939 వరకు బందరు జాతీయ కళాశాల ప్రధానాచార్యుడిగా పనిచేశాడు. అదే సమయంలో కథలు రాశాడు. 1939 లో సినీరంగ ప్రవేశం చేసి అనసూయ, ధ్రువ విజయం, మీరాబాయి లాంటి సినిమాలకు కళాదర్శకత్వం చేశాడు. 1944 నుంచి 1947 వరకు హైదరాబాదు నుండి వెలువడే మీజాన్ పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఆ సమయంలో తుఫాను, గోన గన్నారెడ్డి, కోనంగి నవలలు రచించాడు. అడవి బాపిరాజు రచనలలో ఆధునిక తెలంగాణ ప్రాంతాలుగా పరిగణనకు గురవుతున్న ప్రాంతాలు అధికంగా ఆయన చారిత్రక నవల 'గోనగన్నారెడ్డి' లో, కథలు 'నేల', 'వడగళ్ళు' 'బండరాళ్ళు' లోనూ కనిపిస్తాయి. అడవి బాపిరాజు 'మీజాన్' పత్రిక సంపాదకుడిగా హైదరాబాదులో నివసించడం వల్ల ఆయన కథలలో హైదరాబాదు పరిసర ప్రాంతాలు అధికంగా ప్రదర్శితమయ్యాయి. ఈ సమయంలో ఆయన తెలంగాణ ప్రాంత ప్రజల మనస్తత్వాలను, జీవన విధానాన్ని, వారి కష్టాల స్వరూపాన్ని ఆకళింపు చేసుకున్నారు.

తెలుగు దేశమంతటా విస్తృతంగా ప్రచారంలోనున్న "బావా బావా పన్నీరు" పాట ఈయన వ్రాసిందే. ఒకనాడు ఆకాశవాణి కేంద్రం ద్వారా తరుచుగా వినిపించిన పాడకే నా రాణి, బాలవే నీవెపుడూ పాటలను ప్రసిద్ధ గాయకుడు ఎమ్మెస్ రామారావు పాడి రికార్డు చేశారు. ఇలాంటి పాటలు బహుళ ప్రాచుర్యం పొందాయి. సన్నిహితులు, సమకాలీన సాహితీ వేత్తలు ఆయన్ని ముద్దుగా "బాపి బావ" అని పిలిచేవారు. 1934లో ఆంధ్ర విశ్వకళా పరిషత్ నిర్వహించిన నవలా పోటీలో 'నారాయణరావు' నవలకు కవి సామ్రాట్ విశ్వనాథ "వేయి పడగలు"తో పాటు ప్రథమ బహుమతి లభించడం విశేషం.

ఆయన చిత్రించిన చిత్రాలలో సముద్ర గుప్తుడు, తిక్కన ప్రసిద్ధమయ్యాయి. విశ్వనాథ సత్యనారాయణ గేయ సంపుటి కిన్నెరసాని పాటలు బాపిరాజు చిత్రాలతో వెలువడింది. బాపిరాజు చిత్రించిన శబ్ద బ్రహ్మ అనే చిత్రం డెన్మార్కు ప్రదర్శనశాలలో ఉంది. భాగవత పురుషుడు, ఆనంద తాండవం మొదలగు చిత్రాలు తిరువాన్కూరు మ్యూజియంలో ఉన్నాయి. 1951లో అప్పటి మద్రాసు ప్రభుత్వం కోరికపై సింహళంలోని సిగిరియా కుడ్య చిత్రాల ప్రతికృతులను చిత్రించారు. సెప్టెంబరు 22, 1952 న బాపిరాజు మరణించాడు.



-రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## వ్యాసాలు, కవితలకు ఆహ్వానం

**విశ్వంభర ఎడిటోరియల్ పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను, కవితలను ఆహ్వానిస్తున్నాం. ఈ కింది చిరునామాకు పోస్టులో లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించగలరు. మీ వ్యాసం 1000 పదాలకు మించకుండా ఉండాలి. తెలుగు యునీకోడ్‌లో టైప్ చేసి పంపిన వాటికి ప్రాధాన్యం ఉంటుంది. రచయితలు విశ్వంభరకు మాత్రమే పంపుతున్నామని హామీపత్రం జత చేయాలి.**

**చిరునామా:**

V3 న్యూస్, విశ్వంభర తెలుగు దినప్రతిక కార్యాలయం, ప్లాట్ నంబర్ 204, రెండో అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నంబర్ 1560 ఎదురుగా, చైతన్యపురి ఎక్స్ రోడ్డు, హైదరాబాద్-500060

ఈ-మెయిల్: editpagevishwambhara@gmail.com
ఇతర వివరాలకు సెల్ నం: 9441222429 సంప్రదించగలరు.

# వాడుక భాషను విరివిగా వాడిన మేస్త్రీ.. తాపీ ధర్మారావు

"

**తాపీ ధర్మారావు నాయుడు తెలుగు రచయిత, తెలుగు భాషా పండితుడు, హేతువాది, నాస్తికుడు. ఆంధ్రులకొక మనవి, దేవాలయాలపై బూతుబొమ్మలు ఎందుకు? పెళ్ళి దాని పుట్టు పూర్వోత్తరాలు, రాలూ రప్పలు, రాముడికి సీత ఏమవుతుంది వంటి బహు పాఠక పుస్తకాలు,సాహిత్యాం శాలపై సాహిత్య మొర్మొరాలు, పాతపాళీ, కొత్తపాళీ వంటి గ్రంథాలు, విజయవిలాస కావ్యంపై హృదయోల్లాస వ్యాఖ్య వంటి విభిన్న అంశాలపై రచనలు చేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన మాలపిల్ల, రైతుబిడ్డ మొదలైన సినిమాలకు సంభాషణలు రాశారు. తాపీని గౌరవంగా 'తాతాజీ' అని పిలిచేవారు.సాహిత్యం, సినిమా, పత్రికలు, అధ్యాపకత్వం - ఇన్ని రంగాల్లో ఏకకాలంలో కృషి చేసిన అభ్యుదయవాది తాపీ. పత్రికలలో, సినిమాలలో వాడుక తెలుగు భాష ప్రవేశ పెట్టిన ఘనత తాపీ ధర్మారావుకే చెందుతుంది. అభ్యుదయ రచయితల సంఘం తొలి మహాసభలకూ ఆయనే అధ్యక్షులు. తాపీ ధర్మారావుసెప్టెంబర్ 19, 1887 ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హాంపూరు (బరంపురం) లోని ఒక తెలుగు కుటుంబములో ధర్మారావు నరసమ్మ, అప్పన్న దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్యను శ్రీకాకుళంలో, మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరారు. చదివే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు కావటం విశేషం. వీరి అప్పన్న తాత లక్ష్మయ్య కొంతకాలం మిలిటరీలో పనిచేసి, తరువాత తాపీ పనిలో మంచి పేరు తెచ్చుకొన్నారు. అలా శ్రీకాకుళంలో "తాపీ లక్ష్మయ్య" అన్న పేరు స్థిరపడి పోయిందట. అలా వీరి ఇంటిపేరు తాపీ గా మారింది.**

చిన్నప్పుడు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడి, ఉపాధ్యాయ వృత్తి చేపట్టి, క్రమంగా యెదిగిన వ్యక్తి ఆయన. కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యా యులుగా పని చేశారు. 1910 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించారు. ఇతని తొలి రచన 1911లో 'ఆంధ్రులకొక మనవి' అనే పేరుతో వెలువడింది. పత్రికా నిర్వహణలో ఆయన నేర్పు అనన్య సామాన్యం.1930 జూన్‌లో జస్టిస్ పార్టీ వారి పత్రిక 'సమదర్శిని'లో సంపాదకులుగా, 1935-'36లో గూడవల్లి రామబ్రహ్మం సారథ్యం లోని 'ప్రజామిత్ర' పత్రికలో రచయితగా, 1936లో పిఠాపురం రాజా పీపుల్స్ పార్టీ పక్షాన నెలకొల్పిన 'జనవాణి'కి ఎడిటర్‌గా పత్రికా రంగానికి తాతయ్య చేసిన సేవ, పెట్టిన ఒరవడి నేటికీ గుర్తు చేసు కుంటారు. ముందు వీర గ్రాంథిక వాదైనా, గిడుగు వారి ప్రభావంతో తర్వాత వ్యావహారిక భాషకు పట్టం కట్టారు.సినీ రచయితగా ఆయన తొలిచిత్రం మోహినీ రుక్మాంగద (1937). ఆ పౌరాణిక చిత్రంలో ఆయన వ్యావహారిక భాషలో సంభాషణలు రాయడం అప్పట్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. 'మాలపిల్ల', 'రోజులు మారాయి' చిత్రాల రచనల్లో ఆయన అభ్యుదయ భావాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి.



1937లో సినీరంగం లో అడుగుపెట్టి మొదట మోహినీ రుక్మాంగదకు, చివరగా 1962లో భీష్మ సినిమాకు సంభాషణలు రాశారు. చేమకూర వెంకటకవి విజయవిలాస కావ్యానికి సహృదయోల్లస వ్యాఖ్య రాసి సంప్రదాయ పండితుల ప్రశంసలందు కున్నారు.తాపీ ధర్మారావు మాలపిల్ల (1938) సినిమాకు సంభాషణలు రాయగా, కథ అందించినది గుడిపాటి వెంకటచలం. ఉమ్మడి రాష్ట్రంగా వున్న రోజుల్లో బొబ్బిలి రాజా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పుడు... ధర్మారావు ఆయన దగ్గర కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర రాష్ట్ర పత్రికా రచయితల మహాసభ జరిగినప్పుడు ధర్మారావే తొలి అధ్యక్షులు.శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతీ శంకరాచార్యుల వారి నుండి 1926లో 'ఆంధ్ర విశారద' బిరుదు, చేమకూరి వెంకటకవి రచించిన 'విజయ విలాసం' కావ్యానికి చేసిన 'హృదయోల్లాస వ్యాఖ్య'కు 1971లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారము, మరెన్నో సాహిత్య పురస్కారములు పొందారు.ఆంధ్రులకొక మనవి, దేవాలయాలపై బూతుబొమ్మలు ఎందుకు? 1936, పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు 1960, ఇనుప కచ్చడాలు, సాహిత్య మొర్మొరాలు, రాలూ రప్పలూ, మబ్బు తెరలు, పాతపాళీకొత్తపాళీ, ఆలిండియా అడుక్కు తినేవాళ్ళ మహాసభ, విజయ విలాసం వ్యాఖ్య, అక్షర శారద ప్రశంస, హృదయో ల్లాసము, భావ ప్రకాశిక, నల్లిపై కారుణ్యము, విలాసార్జునీయము, ఘంటా న్యాయము, అనా కెరినీనా, ద్యోయానము, భిక్షాపాత్రము, ఆంధ్ర తేజము, తప్తాశ్రుకణము తదితర రచనలు చేశారు. ధర్మా రావు 1973 మే 8న మరణించారు.

# స్థానిక సమస్యల పరిష్కారమే పంచాయతీరాజ్ లక్ష్యం

భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థలవ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగాత్మక ప్రాతిపదికగా, సమాజ వికాసాభివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని 1956లో నియమించా రు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా (1900 ఫిబ్రవరి 19 - 1965 సెప్టెంబరు 19) స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక కార్యకర్త, పంచాయితీ రాజ్ నూతన వ్యవస్థ మార్గదర్శకుడు. ఆయన బర్డోలి సత్యాగ్రహ భాగస్వామి. గుజరాత్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశాడు. స్వయం పాలన కోసం ప్రజల పోరాటం ఆయన జీవితా శయం. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంబంధంగా... "బల్వంతరాయ్ మెహతా కమిటీ" సిఫార్సులు దేశంలో అమలు పరచబడి, ప్రాచుర్యం పొందిన పంచాయితీ రాజ్ అనే విప్లవాత్మక కార్యక్రమంతో మెహతా గుర్తింపు పొందాడు.




స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 - అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించింది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం..."నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి.1) జిల్లా స్థాయిలో - జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో - పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.



- బిమనపల్లి శివప్రసాద్
సీనియర్ సబ్ఎడిటర్
వీ3 న్యూస్, విశ్వంభర దిన ప్రత్రిక
సెల్: 94908 60126

# హాస్యపాత్రలకు తనదైన ముద్రవేసిన ధర్మవరపు సుబ్రహ్మణ్యం

ధర్మవరపు సుబ్రహ్మణ్యం తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్. అయన సినిమా స్టార్ మాత్రమే కాదు, సీరియల్ ఆర్టిస్ట్ కూడా. టీవీ రంగం నుండి సినిమా రంగంలోకి ప్రవేశించాడు. 23 ఏళ్లలో వందలాది చిత్రాల్లో నటించాడు. వామపక్ష భావాలు కలిగిన సుబ్రహ్మణ్యం గతంలో ప్రజా నాట్య.మండలి తరఫున ఎన్నో నాటకాలు, ప్రదర్శనలు ఇచ్చాడు. దూరదర్శన్ లో ప్రసారమైన ప్రముఖ రచయిత యర్రంశెట్టి సాయి రచించిన ఆనందో బ్రహ్మ ద్వారా గుర్తింపు పొందాడు. తద్వారా చిత్రరంగంలో ప్రవేశించి హాస్యపాత్రలో తనదైన ముద్ర వేశాడు. అంతేకాక దర్శకునిగా (తోకలేని పిట్ట) కూడా కొంత ప్రయత్నం చేశాడు. ఆయన 2004 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ విజయానికి తన వంతు కృషి చేశాడు. 2004 నుండి 2013 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా కొన సాగాడు.

ధర్మవరపు సుబ్రహ్మణ్యం 1954 సెప్టెంబర్ 20 న ప్రకాశం జిల్లా లోని బల్లికురవ మండలం కొమ్మినేనివారి పాలెంలో ఓ వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పుడే తండ్రి చనిపోతే నలుగురు పిల్లలను ఆయన తల్లే పెంచి పెద్ద చేసింది. ఉన్నత పాఠశాల విద్యను అద్దంకిలోనూ, ఇంటర్ ఒంగోలు సి.ఎస్.ఆర్ శర్మ కళాశాలలోనూ చదివాడు. ఆ దశలోనే ఆయనకు ప్రజానాట్య మండలితో పరిచయం ఏర్పడింది. నాటకాల మీదే ఎక్కువ దృష్టి పెట్టడంతో ఇంటర్లో ఉత్తీర్ణులు కాలేదు. అమ్మ బాధ చూసి మళ్ళీ పట్టుదలగా సప్లిమెంటరీ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు. తరువాత బీకాంలో చేరినా ఆయన మనసు సినిమాల వైపే ఉండేది. ఇంట్లో చెప్పకుండా మద్రాసు వెళ్ళి పోయాడు. అక్కడ అవకాశాలు రాకపోవడంతో మళ్ళీ సొంత ఊరుకు తిరిగి వచ్చాడు. మద్రాసు నుండి తిరిగి వచ్చి కొన్నాళ్ళు వ్యవసాయ పనుల్లో ఉండగా కొందరు మిత్రుల సలహా మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాశాడు. అందులో ఉత్తీర్ణుడవడంతో హైదరాబాద్ లోని పంచాయితీ రాజ్ శాఖలో అధికారిగా ఉద్యోగం వచ్చింది. అక్కడ కొద్ది కాలం కుదుట పడ్డాక ఆయన దృష్టి మళ్ళీ నాటకాల వైపు మళ్ళింది. తరువాత ఆకాశవాణి కోసం కొన్ని రేడియో నాటకాలు రాశాడు. తరువాత దూరదర్శన్ లో తొలి తెలుగు ధారావాహిక అనగనగా ఒక శోభను ప్రారంభించారు. ఆ తరువాత మనసు గుర్రం లేదు కళ్ళెం, పరమానందయ్య శిష్యుల కథ ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దూరదర్శన్ లోని పాపులర్ సీరియల్ ఆనందో బ్రహ్మ ఆయనకు సినిమా పరిశ్రమలోకి రావడానికి మార్గం సుగమం చేసింది. ఈ సీరియల్ 1980 వ సంవత్సరంలో ప్రసారం చేయ బడింది. తద్వారా ఆయన తెలుగువారందరికీ చిర పరిచితుడయ్యాడు. దూరదర్శన్ లో ఉండగానే ఆయనకు జంధ్యాల సినిమా జయమ్ము నిశ్చయమ్మురాలో అవకాశం వచ్చింది. నటనలో తలమునకలై ఉండగానే తోక లేని పిట్ట అనే సినిమాకు దర్శకత్వం, సంగీత దర్శకత్వం వహించాడు. అయితే ఆ సినిమా ఆశించనంతగా ఆడక పోవడంతో మళ్ళీ దర్శకత్వ బాధ్యతల జోలికి పోలేదు.

నువ్వు నేను, ధైర్యం చిత్రాల మొదలుకొని చాలా చిత్రాల్లో అధ్యాపక పాత్ర వేసి నవ్వించాడు. అయితే ఆ పాత్రలను కించ పరిచే విధంగా మలుస్తూ ఉండటంతో క్రమంగా ఆ పాత్రలకు స్వస్తి పలికాడు. ఆయన నట ప్రస్థానంలో ఒక్కడు సినిమాలో చేసిన పాస్‌పోర్ట్ ఆఫీసర్ పాత్ర, వర్షం సినిమాలో వాతావరణ వార్తలు చదివే గాలి గన్నారావు, రెడీ సినిమాలో హ్యాపీ రెడ్డి అలియాస్ సంతోష్ రెడ్డి మొదలైన పాత్రలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఆలస్యం అమృతం సినిమాకు ఉత్తమ హాస్యనటుడిగా ,"నంది అవార్డు" అందుకున్నారు. ఆయన నటించిన చివరి సినిమా ప్రేమాగీమా జాంతానై విడుదల కాక ముందే తనువు చాలించాడు. అప్పటికే అనారోగ్యంగా ఉన్నప్పటికీ ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం మేరకు వికారాబాద్‌లో జరిగిన షూటింగ్‌కు హాజరైనాడు.

అతను 2011 నుండి సాక్షి టివిలో రాజకీయ వ్యంగ్య కార్యక్రమం మరియు 'డింగ్ డాంగ్' ను నిర్వహించాడు. ఆరు నెలలుగా కాలేయ కేన్సర్‌తో బాధపడి, డిసెంబర్ 7, 2013 రాత్రి తుదిశ్వాస విడిచాడు.

## యువత వ్యసనాల బారినపడకుండా చూడాలి



విశ్వంభర, కరీంనగర్: కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన హాఫ్ మారథాన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీఖాన్ చురుకుగా పాల్గొని మారథాన్ నిర్వహణలో తమవంతు కీలక పాత్రను పోషించారు. "సేనోటుడ్రగ్స్" అనే నినాదమే ధ్యేయంగా యువతను వ్యసనాల బారిన పడకుండా, చరవాణి వ్యాపకంలో పడి విలువైన సమయాన్ని కోల్పోకుండా జాగరూకం చేసేందుకై నిర్వహించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, ఏసీపీ నరేందర్, మారథాన్ నిర్వాహకులు పసుల మహేష్‌తో పాటుగా డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాఖ్ అలీ ఖాన్‌ని అభినందించారు. నాయకులను, నగరంలోని పలువురు ప్రముఖులను, వృద్ధులను, వికలాంగులను, పిల్లలను ఏకతాటి పైకి తీసుకొచ్చి సదుద్దేశంతో నిర్వహించిన రాయ్ చందానిగ్రూప్ వారు నిర్వాహకులుగా వ్యవహరించారు.

## 14,247 ఎకరాల్లో పంట నష్టం



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాలో కురిసిన అకాల వర్షాల వలన జిల్లాలో పంటనష్టం 14,247 ఎకరాలుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు వేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. పంట నష్టానికి సంబంధించి వివిధ పంటల వారీగా జరిగిన నష్టాలకు సంబంధించిన నివే దికను ఇందు వెంట తెలుపనైనదని, జిల్లా వ్యవ సాయ అధికారి పర్యవేక్షణలో శాఖలోని సహాయ వ్యవసాయ సంచాలకులు మరిపెడ, మహ బూబాబాద్ వ్యవసాయాధి కారులు సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు వివిధ గ్రామా లలో సందర్శించి పంట నష్టము అంచనాలు వాస్తవ పరిస్థితుల అనుగుణంగా తయారు చేయలడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో జరిగిన క్షేత్రస్థాయి సందర్శన అనంతరం జిల్లాలో 14,247 ఎకరాలలో 16,547 రైతులు పంట నష్టం జరిగినట్లు తెలిపారు.

## బెల్ట్ షాపులకు నిర్మూలించాలని నిరసన..



విశ్వంభర, ఫరూక్‌నగర్: ఫరూక్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామంలో బెల్ట్ షాప్ మద్యం విక్రయాలకు చెక్ పెట్టాలని గ్రామంలోని యువత మద్యం మత్తులో చిత్తవుతున్నారని శేఖర్ అనే వ్యక్తి టెంటు వేసుకొని నిరసన కార్యక్రమం చేపట్టాడు. గ్రామంలో బెల్ట్ షాప్‌లను అరికట్టి మద్యం హిత గ్రామంగా తమగ్రామాని తీర్చిదిద్దెందుకు గ్రాస్తుస్తులంతా ఐక్యమత్యంతో కృషి చేయాలని పిలుపునిస్తు నిరసన చేపట్టాడు.

## శివసేన భారీ గణేశుడి నిమజ్జనం



విశ్వంభర, ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీనివాస కాలనీ బీసీ హాస్టల్ దగ్గర శివసేన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణనాథుని ఘనంగా సంగీత నృత్యాలతో నిమజ్జనం చేశారు అంతకు ముందు భారీ వినాయకుడికి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేసి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ గణపతి విగ్రహం మూడు లక్షల రూపాయలతో 21 అడుగుల బాలా పూర్ వినాయక విగ్రహానికంటే రెండు అడుగులు పెద్దదని నిర్వాహకులు తెలిపారు భారీ విగ్ర హాన్ని నెలకొల్పిన ఉత్సవకమిటీని ఆమనగల్లు ప్రజలు అభినందించారు. వినాయకుడి ఆశీస్సు లతో ఆమనగల్ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరారు పూజా కార్యక్రమంలో దేష్, బాలకృష్ణ. వెంకటేష్, చందు, శ్రీనివాసులు, శ్రీశైలం, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కేవ్లానాయక్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తండ్రి కేవ్లానాయక్ మృతదేహం వద్ద బాలాజీతండాలో నివాళులు అర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ యంపి, బిఆర్ఎస్ పార్టీ మహబూబా బాద్ జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ జెడ్పీచైర్ పర్సన్ బిందు, మాజీ ఎమ్మె ల్యే దర్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి, గుగులోత్ శ్రీరాంనాయక్, టియుడ బ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బొందుగుల నర్సింహారెడ్డి ప్రథమ వర్ధంతి



విశ్వంభర, ఎల్బీనగర్: నాగోల్ దేవకీ కన్వెన్షన్‌లో జరిగిన సరూర్ నగర్ డివిజన్ విజయపురి కాలనీమాజీ అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘం నాయకుడుబొందుగుల నర్సింహా రెడ్డి ప్రథమ వర్ధంతి, పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిలు హాజర య్యారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, మాజీ చైర్మన్ వీరమల్ల రామ్ నర్సింహా గౌడ్, లోకసాని కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ లడ్డు వివాదం దురదృష్టకరం : జగ్గారెడ్డి



విశ్వంభర, హైదరాబాద్: తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ లడ్డు వివాదం దురదృష్టకరం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు ఒక విజనరి లీడర్ అని, అలాంటి వ్యక్తి ఇంత మంది భక్తులును ఆందోళనకి గురి చేసే స్టేట్మెంట్ ఎందుకు ఇచ్చారో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. లడ్డు లో కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు, ఏదయినా జరిగితే విచారణ చేయండని మాజీ సీఎం జగన్ అంటున్నారని,అందువల్ల దేశ విదేశాల్లో వున్న భక్తులు ఇపుడు లడ్డు తినాలా వద్దా అనే ఆందోళనలో వున్నారని జగ్గారెడ్డి తెలిపారు. తిరుపతిలో వెంకటేశ్వర స్వామి దర్శనం తర్వాత లడ్డు ప్రసాదం తింటేనే భక్తులు కి తృప్తి అని కానీ ఇప్పుడా తృప్తి లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి వెంకన్న స్వామి అందరివాడు, వైసీపీ టీడీపీ రాజకీయ గొడవల్లో శ్రీవారిని ఆలయాన్ని ప్రసాదాన్ని అప్రతిష్ట పాలు చేయకండి అని జగ్గారెడ్డి తెలిపారు. మీకు రాజకీయాలు కొట్లాటలు వేరే అంశాలు మీద పెట్టుకోండి, అంతే కానీ దేవుడి విషయంలో కాదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారని, ఏం జరిగిందో తక్షణమే విచారణ చేసి దోషులను శిక్షించాలని కోరారు హిందువుల మనోభావాలను కాపాడాలని సూచించారని తెలిపారు.తక్షణం దీని మీద విచారణ చేసి దోషులని కఠినంగా శిక్షంచాలని,ఈ విషయం లో రాజకీయాలు మానేయండి జగ్గారెడ్డి హితావు పలికారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ లడ్డు విశిష్టతను కాపాడటంపై అధికార టిడిపి ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు దృష్టి పెట్టాలని కోరుతున్నాని అన్నారు. వెంకటేశ్వర స్వామి భక్తుడిగా ఏపీలోని రాజకీయ పార్టీలకు ఇదే నా విజ్ఞప్తి అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# పర్యాటక ప్రమోషన్స్‌లో భాగస్వాములు కావాలి

■ సందర్శించి వాటికి ప్రాచుర్యం కల్పించండి ■ బౌద్ధ సిద్ధాంతాలు యువత అలవర్చుకొని రాణించాలి

■ రైడ్ టు నిర్వాణ బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జూపల్లి ■ పాల్గొన్న పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాష్ రెడ్డి

విశ్వంభర,హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పర్యాటక ప్రాంతాల ప్రమోషన్స్‌లో భాగస్వాములు కావాలని యువతకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. చారిత్రక, వారసత్వ కట్టడాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, ప్రకృతి-వన్య ప్రాణులు, సాహస కార్యకలాపాలకు అనువైన ఎన్నో ప్రాంతాలు తెలంగాణలో ఉన్నాయని, వాటిని సందర్శించి ప్రాచుర్యం కల్పించాలని యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ను మంత్రి కోరారు. అంతర్జాతీయ పర్యాటక వారోత్సవాల్లో భాగంగా బుద్ధవనం థీమ్ పార్కుకు విస్తృత ప్రచారం కల్పించేందుకు చేపట్టిన "రైడ్‌టు నిర్వాణ బైక్ ర్యాలీని మంత్రి జూపల్లి కృష్ణారావు జెండా ఊపి ప్రారంభించారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ నాగార్జునసాగర్ బుద్ధవనంలో ముగుస్తుంది. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ – హైదరాబాద్ బైక్ రైడర్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున బైక్ రైడర్స్ పాల్గొన్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు టూరిజం ప్లాజా నుంచి తార్నాక వరకు బైక్ నడిపి, బైకర్స్ లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి విదేశీ పర్యాటకులను ఆకర్షించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కార్యచరణను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా భాగస్వామ్యాన్ని పెంచేందుకు విస్తృత ప్రచారం చేపట్టినట్లు చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ క్షేత్రంగా బాసిల్లుతున్న నాగార్జున కొండ.. చారిత్రక ప్రాముఖ్యతను మరింత ఇనుమడింపజేసి, బౌద్ధ సంస్కృతి వారసత్వాన్ని ఈ తరానికి తెలియజేయాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. బుద్ధుడి బోధనలు నేటికి అనుసరణీయమని, నేటి యువత జీవిత లక్ష్యాలను సాధించే



క్రమంలో శాంతి, సహనం, కృషి, పట్టుదల వంటివి అలవర్చుకొని, రాణించాలని సూచించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాష్ రెడ్డి, పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

భూపాలపల్లి జిల్లాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పర్యటన

ఇటీవల మృతిచెందిన కుటుంబాలకు పరామర్శ



విశ్వంభర భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద బీజేపీ శ్రేణులు బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. మహదేవ్‌పూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణ పనుల వద్దకు వెళ్లి పరిశీలించారు. స్థానిక కార్యకర్తలతో మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోనికి రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాటారం,మహదేవపూర్ మండల కేంద్రాల్లో బండి సంజయ్ పర్యటించి ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను పరామర్శించారు. మహదేవపూర్‌లో బిజెపి నాయకుడు మంథని రాజేందర్ బీజేపి సభ్యత్వ నమోదు సేకరణ సమయంలో గుండెపోటుతో మృతిచెందగా బండి సంజయ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాటారంలో బీజేవైఎంయూత్ నాయకుడు రంజిత్ తండ్రి ఇటీవల మరణించగా ఆయనను పరామర్శించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర నాయకులు, కాటారం మాజీ జడ్పీటీసీ చల్ల నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి లు ఉన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి పర్యటనలో మహదేవపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ రెడ్డి, బొల్లం కిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సంస్కరణలే దేశంలో అమలు



విశ్వంభర,ఉప్పల్: దేశంలో రాజీవ్ గాంధీ సంస్కరణలే అమలవుతున్నాయని వి .హనుమంతరావు అన్నారు, హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అక్టోబరు 12న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ చేయనున్నట్లు మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హను మంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాంచీపురం ఎంపీ విశ్వనా థన్, పేర్కొన్నారు. ఈ మేరకు స్టేడి యం ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లు ఆయన పరిశీలించారు, ఉప్పల్‌లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పాత్ర ఎంతో ఉందని చెప్పారు. ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందమర్ల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి సింగిరెడ్డి, హరి వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంభుల శ్రీకాంత్ గౌడ్, జగదీష్,ఆది అవినాష,అక్సర్ యూసుఫ్, హైద రాబాద్ క్రికెట్ అసోసియేషన్ మెంబర్స్ దేవరాజ్ ,శ్రీనివాస్, బసవరాజు,సురేందర్ పాల్గొన్నారు.

## స్నేహితునికి కుటుంబానికి చేయూత

### రూ.20వేలు ఆర్థిక సహాయం



విశ్వంభర,మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట, హై స్కూల్,10వ తరగతి, విద్యార్థులు 2002-2003బ్యాచ్ కు చెందిన స్నేహితులుతమతో కలిసి చదువుకున్న తోటి స్నేహితుని కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సహాయం అందచేసి మానవత్వం చాటుకున్నారు.. మండలంలోని జయపురం గ్రామానికి చెందిన దారం ఉప్పలయ్య ఇటీవలి కాలంలో గుండె పోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బాల్య స్నేహితులు వారింటికి వెళ్లి స్నేహితుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు బొర్రాజు లింగన్న.బండి రమేష్, బీనపల్లి రమేష్,కోడి సంపత్, దర్పారపు బాబు, భూక్య రవి, జి.రవి, డప్పుకాటి అశోక్, గాజులసతీష్, ముక్కెర కొమురయ్య, పొడుపు గంటి రామాచారి, దాసరోజ్ శేషుకుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



విశ్వంభర, కడ్తాల్: కడ్తాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వరికుప్పల మహేష్ ఆదివారం తెల్లవారుజామున జరిగిన యాక్సిడెంట్‌లో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి జర్పుల రాధా కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించగా, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు మాజీ ఎంపీపీ ఆనంద్ 5000 రూపాయలు, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి 5000 రూపాయలు మొత్తం 20వేల రూపాయలను సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్, సాయిలు, నాయకులు అంజాద్, హైదర్, చందు, శంకర్ జగన్, నాగప్ప, గోపాల్ వెంకటేష్ రాజేందర్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



విశ్వంభర,మహేశ్వరం: మహేశ్వరం తహసీల్దార్ సైదులుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్ష లు తెలిపిన మహేశ్వరం నియోజవర్గం సోషల్‌మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్,మండలంలో భూసమ స్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మార్వో కు చంద్రమోహన్ తెలిపారు.

## గోడపత్రిక ఆవిష్కరణ




విశ్వంభర, ఎల్బీనగర్: అక్టోబర్ 9వ తేదీ రవీంద్ర భారతి వేదికగా ముకుందానంద బ్రహ్మచారిజి, దక్షిణ పీఠం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శంకరాచార్య స్వాగత కమిటీ చైర్మన్ చిల్లప్ప లక్ష్మీరాజం సమక్షంలో నిర్వహించడం, గో ధ్వజ్ స్థాపన భారత యాత్ర 2024 జరుగుతుందని ఈ కార్యక్రమానికి పరమ పూజ్య జగద్గురు శంకరాచార్య స్వామి, అవిముక్తేశ్వర నంద సరస్వతి-1008 హాజరవుతారని జయప్రదం చేయాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు, సంఘ నాయకులు ఆలూరిలు ఒక ప్రకటనలో తెలిపారు. సనాతన ధర్మంలో వేదాలు ఉపనిషత్తులు పురాణాలు ఇతర ధర్మ శాస్త్రాలలో గోవు మహిమాన్వితంగా చెప్పబడిందని, గోవును ఒక ప్రాణిగా కాకుండా తల్లిగా గౌరవించడం భారతజాతి లక్షణం అని అన్నారు. ఇది సనాతన హిందువుల పవిత్రమైన విశ్వాసమని ఆధ్యా త్మికత, ఈ ఆధ్యాత్మికత విశ్వాసాన్ని నిలబెట్టేందుకు రాజ్యాంగం చట్టాలలో గోవును రాష్ట్ర జాబితా నుండి కేంద్ర జాబితాకు మార్చి గోమాతకు జాతీయమాతగా గౌరవం ఇవ్వడం గోహత్యను నిలిపివేసే భారతదేశాన్ని నిర్మించేందుకు గో ప్రతిష్ట ఆందోళన దేశవ్యాప్తంగా నడుస్తుందని వారు వివరించారు.

## బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



విశ్వంభర, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోతెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిజాంపేట్ లోని శ్రీనివాస్ నగర్ నందు "స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్" ఆధ్వర్యంలో ప్రతీ యేటా నిర్వహించే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను ఈరోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నిజాంపేట్ కార్పొరేటర్ రాఘవేందర్ రావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ అధ్యక్షురాలు కొడారి రమాదేవి, ఉమాదేవి, శివకుమారి, గీత, పల్లవి, రమాదేవి, మంజుల, యశస్విని, రాజేశ్వరి, చందు, లక్ష్మి, భాగ్యశ్రీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడాలి

ఇన్ స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షలు సహాయం చేసిన కురవి యువకుడు

రఘును అభినందించి, సత్కరించిన జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

మహబూబాబాద్, విశ్వంభర: సోషల్ మీడియా ప్రస్తుతం ప్రతిఒక్కరికి అందుబాటులోకి వచ్చిందని, సామాజిక మాధ్యమాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాజహితం కోసం ఉపయోగపడేలా చూడాలని మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ కోరారు. నర్సింహులుపేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన ఓ..మహిళ ఆకస్మాత్తుగా మరణించడంతో ఆమె ఇద్దరు పసిపిల్లలు దిక్కులేనివారయ్యారు. ఈ..అంశాన్ని మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్ స్ట్రాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరారు.పెద్ద ఎత్తున దాతలు స్పందించడంతో రూ.21లక్షల రూపాయలు అత్యంత నిరుపేదకుటుంబానికి ఆర్థికసహాయంగా అందింది.ఈ..విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ గంగరబోయిన రఘును మహబూబాబాద్ లోని తన చాంబర్‌లో శనివారం ప్రత్యేకంగా కలిసి అభినందించి శాలువకప్పి సత్కరించారు. మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ లు కూడా రఘును సత్కరించి అభినందించారు. అంగవైకల్యంతో బాదపడుతున్న వారికి దాతల సహకారంతో వీల్ చైర్లు అందజేయడం, ఆపదలో, ఇబ్బందులలో ఉన్నవారికి ఆర్థికచేయూతను అందజేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు సోషల్ మీడియా ద్వారా చేస్తున్న రఘు భవిష్యత్ లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఎస్పీ సూచించారు. లిమత్తుమందుల వాడకం, గంజాయి, బెల్లం వంటి



నిషేధితవస్తువుల అక్రమరవాణా, సైబర్ నేరాల నియంత్రణ, ఈవ్ టీజింగ్ కు అడ్డుకట్ట వంటి అంశాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ సూచించారు.తనను గుర్తించి అభినందించి, ఆశీస్సులు అందించిన లిజిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్‌కు గంగరబోయిన రఘు దన్యవాదాలు తెలిపారు. రూరల్ సిఐసర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్, దుద్దెల వినోద్ పాల్గొన్నారు.

## కాత్యాయని మాతకు ఘనంగా పూజలు



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మల్లప్పగుట్ట లోని మద్దె లమ్మ దేవాలయంలో కాత్యాయిని మాతకు ఘనంగా పూజలు నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలోయాట మొక్కుబడి చెల్లించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వా హకులను పద్మశాలి సంఘం అధ్యక్షులు యంగలి బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, చేనేత సంఘం నాయకులు గాజుల శ్రీను, అవ్వాలి శివలింగం, దోర్నాల ఈశ్వర య్య, అప్పం శీను,ఏలే శివ, మసన అప్పి, కోట అశోక్, ఎంగలి రమేష్,రఘు,వాసుదేవ్, భాస్కర్,మధుసూదన్, మామిడి శెట్టి రవి, చెరుకు రవి, ఎంగలి ప్రసాద్, గుజ్జరి శ్రీనివాస్,ప్రవీణ్, శరత్, గోపి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం



**విశ్వంభర భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేటీపీపీ కాలనీలో 30 మంది పిల్లలకు తైక్వాండో (కరాటే)బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌కు రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నుండి అబ్జర్వర్ భాషబాతిని రాజు హాజరై పిల్లలకి బెస్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. పిల్లలందరూ కిక్స్, ఫైటింగ్, బ్రేకింగ్,జంపింగ్, వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచారు. పిల్లల స్టంట్స్ చూసి తల్లితండ్రులు సంతోష పడ్డారు. శిక్షణ ఇచ్చిన మాస్టర్ కొమ్ముల శ్రీకాంత్‌ను తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్ర అబ్జర్వర్ రాజు, ఇన్స్ట్రక్టర్ వెంకటేష్ ,మాస్టర్ కొమ్ముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సన్నిధానం నిర్మాణానికి సహకరిస్తా



**విశ్వంభర చింతపల్లి:** చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ఆంజనేయ స్వామి సన్నిధానం నిర్మాణ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఏకుల జ్యోతి రవి తెలిపారు. ఆంజనేయ స్వామి సన్నిధానం నిర్మాణం కోసం తమ వంతుగా బోరు మోటర్ ఏర్పాటు చేసి ఫిట్టింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి సన్నిధానం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. హనుమాన్ శక్తి జాగరణ అధ్యక్షుడు కడారి రవి, అయ్యప్ప గురు స్వామి చెనమోని రాములు, గొడుగు శ్వేత శ్రీనివాస్ యాదవ్, ఏరుకొండ సైదులు, సిద్ధగోని సతీష్, బొడ్డు రామాంజనేయులు, మరలకొండలు,చీమలవెంకటేష్ ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## నదులు, జలాశయాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**విశ్వంభర, బషీర్ బాగ్:** నదులు, జలాశయాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, మన నదులను కాపాడుకోవడానికి చేయి చేయి కలుపుదాం అని పలువురు వ్యక్తులు అన్నారు. ప్రపంచ నదుల దినోత్సవాన్ని కెనడా పురస్కరించుకుని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్, సివిల్ సొసైటీ గ్రూప్స్, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్, సెయింట్ ప్యాట్రిక్స్ హైస్కూల్, సరూర్ నగర్, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్, హిమాయత్ నగర్,హైదరాబాద్ ఆధ్వర్యంలో "కృష్ణానది ఉపనది వెంబడి నడకను" శామీర్ పేట లేక్ కెనాల్ బెడ్ వద్ద, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా, తెలంగాణలోని ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇంటాక్ జాతీయ పాలకమండలి సభ్యుడు ప్రొఫెసర్ వేద కుమార్ మణికొండ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా ప్రముఖ చరిత్రకారుడు ద్యావనపల్లి సత్యనారాయణ, ట్రైబల్ మ్యూజియం, ఉప సంచాలకులు ఆహ్వానించారు. గోదావరి జలాల పరిరక్షణ విభాగం కన్వీనర్ శామీర్ పేట సరస్సు పరిరక్షణ ఉద్యమకారుడు రవీంద్రారెడ్డి, సుభాష్ రెడ్డి, పర్యావరణవేత్త, నరహరి పర్యావరణవేత్త, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాల కమిటీ అధ్యక్షుని రాజు



**విశ్వంభర, నారాయణపూర్:** దుర్గామాత భక్తజన బృందం సర్వేల్ ఆధ్వర్యంలో త్వరలో జరిగే శ్రీ దుర్గామాత భక్తజన బృందం 19 వ వార్షికోత్సవల సందర్భంగా ఉత్సవాల కమిటీ నూతన అధ్యక్షులు గా చిలకరాజు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్తజన బృందం సర్వేల్ మాజీ అధ్యక్షుడు జాజుల రాజు గౌడ్, కట్కూరి బద్రి గౌడ్ లు నూతన దుర్గామాత భక్తజన బృందం అధ్యక్షుడు చిలకరాజు రాజును సన్మానించారు. భాస్కర ఈశ్వర్, కోశాధికారి వీరమల్ల శ్రీను, ప్రధాన కార్యదర్శి బాలగొని లింగస్వామి, కార్యదర్శి కట్కూరి జగత్, కట్కూరి కుమార్, కట్కూరి జనార్ధన్ ,బాలగొని పృదిరాజ్ ,కట్కూరి శ్రీకాంత్ ,తెలుకుంట్ల రవీందర్, బలగొని సాయి, పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపూర్:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన గుర్రం నరేందర్ మృతి చెందాడు. వారి మరణవార్త తెలుసుకున్న మిత్రులు 1994-95 ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రుల సహకారంతో వారి కుటుంబానికి 25055/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. పున్నం యాదగిరి, రాపోలు రాజేష్, సూర్కంటి రాజురెడ్డి, సురకంటి మధు, వందనం నగేష్, పొట్ట సత్తయ్య( కోతుల పురం మాజీ సర్పంచ్ ), వీరమళ్ళ అంజయ్య, ఉబ్బు యాదగిరి పాల్గొన్నారు.

## దోపిడీ దొంగల బీభత్సం

### 2 కోట్ల నగదు 28 తులాల బంగారం అపహరణ



**విశ్వంభర ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తల్ లో దోపిడీదొంగలు బీభత్సం ఆదివారం సృష్టించారు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకుని రెండు కోట్ల డబ్బులు 28 తులాల బంగారం అపహరించారు ఈ ఘటనతో బాధిత కుటుంబం లబోదిబోమంది ఈ చోరీపై మల్కాజ్ గిరి ఏసీపీ చక్రపాణి మీడియాతో మాట్లాడుతూ చోరీ జరిగిందని తెల్లవారు జామున పోచారం పోలీసులకు బాధితుడు నాగభూషణం సమాచారం అందించినట్లు తెలిపారు నాగభూషణం తెల్లవారుజామున పాలు తీసుకురా వడానికి బయటకు వెళ్లాడు. ఇంతలోనే దుండగులు లోపలికి ప్రవేశించి రెండు కోట్ల నగదు 28 తులాల బంగారం ఎత్తుకెళ్లారు విషయం తెలిసిన వెంటనే పోలీసులు, క్లూస్ టీం అంతా స్పాట్‌కు చేరుకుని చోరీ ఎలా జరిగిందని ఆరా తీసినట్లు చెప్పారు నాగభూషణం కొడుకు హైదరాబాద్‌లో ఐటీ రంగంలో పని చేస్తున్నాడు శంకర్?పల్లిలో ఇటీవల వారికి ఉన్న భూమి అమ్మగా డబ్బులు వచ్చాయని, కొడుకు కారు డ్రైవర్?తో డబ్బులు తండ్రికి పంపాడని వేరే చోట భూమి కొనడానికి ఇంట్లో డబ్బులు పెట్టుకున్నారని ఇంతలోని ఈ ఘోరం జరిగిందని ఆయన తెలియజేశారు..

# రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు

## కేటీఆర్ ఆరోపణలను ఖండిస్తున్నాం



- ప్రజలను వదిలేసి, బంధువులకు దోచిపెట్టిన చరిత్ర బీఆర్ఎస్ నాయకులది
- ప్రజల్లో సీఎంకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి ఆరోపణలు
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**విశ్వంభర, హైదరాబాద్:** కేంద్ర పథకమైన అమృత్ టెండర్లలో అక్రమాలు జరిగాయని కేటీఆర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. బామ్మర్దులను, బంధువులను బాగు చేసిన చరిత్ర, బీఆర్ఎస్ పార్టీదే, కేసీఆర్, కేటీఆర్ లదే అని ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని చెప్పారు. గెలిపించిన ప్రజలను వదిలేసి, బంధువులకు దోచిపెట్టిన బీఆర్ఎస్ ను మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోనే ప్రజలు తిరస్కరించారు.పార్లమెంట్ ఎన్నికల్లోనైతే ఒక్క సీటు కూడా ఇవ్వకుండా అడ్రస్ గల్లంతు చేశారన్నారు. రాష్ట్రంలోని అన్నివరాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పరిష్కరిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నది. దీంతో ప్రజల్లో రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కేటీఆర్ చవకబారు ప్రకటనలు చేస్తున్నారన్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరినందుకు నజరానాగా పాలమూరు రంగారెడ్డి పనులు ఇస్తే అవి ఆయన అల్లుడు సృజన్ రెడ్డి చేసింది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందే సృజన్ రెడ్డికి - కేటీఆర్ కు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్న విషయం వాస్తవం కాదా? అని చెప్పారు. కేటీఆర్‌కు ఉన్న బినామీల్లో సృజన్ రెడ్డి ఒకరన్న సంగతి తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు. అమృత్ టెండర్లలో సృజన్ రెడ్డి కంపెనీకి టెండర్ వచ్చిందని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారు అయితే టెండర్లు పిలిచినప్పుడు ఆర్థికంగా సాంకేతికంగా అనుభవం ఉన్న కంపెనీలు టెండర్లలో పాల్గొంటాయి. స్టార్ టాప్ కంపెనీలు ఆర్థికంగా ఉండి సాంకేతిక అనుభవము లేని కారణంగా సాంకేతికంగా అనుభవం కలిగిన కంపెనీలతో జాయింట్ వెంచర్ పెట్టుకొని టెండర్లలో పాల్గొంటారు అనే సంగతి కేటీఆర్ కు తెలియదా అని అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని కేటీఆర్ ను హెచ్చరిస్తున్నామన్నారు.కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని భూములను కన్వర్షన్ చేసి ఎన్ని బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారో అందరికీ తెలుసన్నారు. యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. యాదాద్రి దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో ఎటువంటి అనుభవం లేని వ్యక్తి చేత ఆర్కిటెక్ట్ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని కేటీఆర్‌ని అడుగుతున్నామని చెప్పారు. కేవలం జీయర్ స్వామి మెప్పుకోసం ఆనంద సాయి అనే సినిమా సెట్టింగులు వేసే వ్యక్తికి పనులు అప్పజెప్పి దాదాపు 30 కోట్ల రూపాయలు చెల్లించడం అవినీతి కాదా అని ప్రశ్నించారు. యాదాద్రి దేవాలయ పనుల్లో జరిగిన అవకతవలపై దేవాదాయ శాఖ ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆయన తెలిపారు .మీ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు కాబట్టే అవినీతి నిరోధక చట్టం కింద మీ చెల్లెలు ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లింది నిజం కాదా? అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రహస్య మిత్రులు అనడానికి కవితకు బెయిల్ రావడమే నిదర్శనమన్నారు. మీకు చేతనైతే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవండి తప్ప, సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు విమర్శలతో రాజకీయ పబ్బం గడుపుతామంటే ఇకపై నడవదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**విశ్వంభర,ఊర్కొండ:** మండలంలోని గుండ్ల గుంటపల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5000/- అందజేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ నాయకులు కొండపల్లి కొండల్, కోటేశ్వర్, సాయికుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం




**విశ్వంభర, రామన్నపేట:** జమిలి ఎన్నికల పేరుతో భారత ప్రజాస్వామిక, రాజ్యాంగ విలువల్ని ధ్వంసం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ అన్నారు. స్థానిక మత్స్యగిరి నర్సింహ స్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన రామన్నపేట టౌన్ సీపీఎం పట్టణ 17వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకే దేశం-ఒకే ఎన్నిక పేరుతో ప్రజలను గందరగోళ పరిచే కుట్ర చేస్తుందన్నారు. భారతదేశం అనేక విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ఉన్నది. ఆయా రాష్ట్రాల ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఎన్నికలు జరుగుతాయి. మధ్యలో ప్రభుత్వాలు రద్దవుతాయి, ఉప ఎన్నికలు వస్తుంటాయి, ఆర్.ఎస్.ఎస్ వ్యక్తిగత ఎజెండాను దేశంమీద రుద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. అధ్యక్ష తరహా పాలనను తీసుకొచ్చేందుకు యత్ని స్తుందన్నారు. జమిలి ఎన్నికల కుట్రను దేశ ప్రజలు తిరస్కరించాలని అన్నారు. రామన్నపేట సీపీఎం పట్టణ మహాసభ సందర్భంగా సీనియర్ నాయకుడు పాల్వంచ శంకరయ్య జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం పట్టణ నూతనశాఖ కార్యదర్శిగా మునికుంట్ల లెనిన్, సహాయ కార్యదర్శగా కందుల హనుమంతుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరేందర్, మండల కమిటీ సభ్యులు మామిడి వెంకట్ రెడ్డి, కందుల హను మంతు, బావండ్లపల్లి బాలరాజు, నాయకులు గొరిగే సోములు, పాల్వంచ జగతయ్య, ఆముద ఆంజనేయులు, పాల్వంచ లక్ష్మీ, బావం డ్లపల్లి సత్యం, లలిత, రూపవతి, గంజి అశోక్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

**అమరవీరుల స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి**

**సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**



**విశ్వంభర, త్రిపురారం:** ప్రజల కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.లిఆదివారం త్రిపురారం మండలం లిపెద్దదేవులపల్లి సిపిఎం గ్రామ శాఖ 18వ మహాసభ చందన సుధాకర్ అధ్యక్షతన పెద్దదేవలపల్లిలో జరిగింది. దేశంలో 3 వ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని ఇది ఫెడరల్ స్ఫూర్తితో వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, గనులు, భూములు, అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. పెద్దదేవులపల్లిలో ఉన్న రెడ్డిస్ పరిశ్రమలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పొల్యూషన్ అరికట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ మండల కార్యదర్శి ద్రైద శ్రీను, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చందనబోయిన లక్ష్మయ్య, సింగం సైదులు, సిహెచ్ అంజయ్య,రామకృష్ణ, మల్లయ్య,బిక్షం, వెంకటయ్య, వెంకట్రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**విశ్వంభర, త్రిపురారం:** నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామంలో కందుల రాములమ్మ ఆదివారం మృతిచెందింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ కుమారుడు మేకల వెంకట్ వారి ఇంటికెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రాములమ్మ కుమారుడు రవికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుల యాదయ్య, కందుల దుర్గయ్య, రుద్రాక్షి సతీష్, కందుల కోటేష్, శివనేని మహేష్,నాని, మహేష్ పాల్గొన్నారు.

## రూ.8 లక్షలు పలికిన జైశ్రీరామ్ సేవా సమితి గణనాథుని లడ్డు




**విశ్వంభరా ఎల్బీనగర్:** వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కుమారుడు, బిఆర్ఎస్ యువ నాయకుడు పటోళ్ల కళ్యాణ్, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలో జైశ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాదుని నిమజ్జనం ఆదివారము కన్నుల పండుగ జరిగింది. నిమజ్జనం సందర్భంగా గణనాథుడి మొదటి లడ్డు రూ.8 లక్షలు, రెండవ లడ్డు రూ.4 లక్షల 50 వేలు, మూడవ లడ్డు రూ.3 లక్షల 50 వేలకు కాలనీవాసులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ సేవాసమితి ప్రతినిధులు ప్రీతం ,వెంకట్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు



**విశ్వంభర, మర్పల్లి:** గ్రామాలలో భారత్‌కి జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే. ప్రేమ్ సింగ్ రాథోడ్ అన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిజెపి సభ్యత్వ నమోదు ముమ్మరంగా చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజు, వికారాబాద్ జిల్లా కోఆరి నేటర్వడ్ల. బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేసి కార్యక్రమానికి శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. మర్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, రాజేష్, మధుకర్, గణేష్, శ్రీకాంత్, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, శాంత కుమార్ యాదవ్, బల్వంత్ రెడ్డి, నాగయ్య, యాదయ్య, మైపాల్ రెడ్డి, అశోక్, ప్రవీణ్, జైపాల్, సాయి, రవి గౌడ్, లక్ష్మారెడ్డి, వీరేశం, నారాయణరెడ్డి, ఆంజనేయులు, పార్టీ కార్యకర్తలు, సభ్యత్వం పొందిన వారు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు రేషన్ డీలర్లు తరలిరావాలి



**విశ్వంభర, మెట్‌పల్లి:** తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి రేషన్ డీలర్లు అందరు ఈ నెల 24 న హైదరాబాద్ తరలి రావాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా హైదరాబాద్ లోని పటాన్ చెరువు వద్ద జీ ఎం ఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర రేషన్‌డీలర్లతో జరిగేసభకు మండలంలోని డీలర్లు అందరు తరలిరావాలని అధ్యక్షులు తేలుశ్రీనివాస్, కార్యదర్శి మ్యాడపు లావణ్య పిలుపునిచ్చారు. డీలర్ల యొక్క సమస్యలపై మంత్రివర్యులు నేరుగా మాట్లాడి, వాటి పరిష్కారానికై ఇట్టి సమావేశా న్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మీని ఫెస్టోలో వారు పొందుపరచిన విధంగా డీలర్‌కు ఐదువేల రూపాయల గౌరవ వేతనం మరియు క్వింటాలుకు 300 రూపాయల కమిషన్ పొందే విధంగా అడుగులు వేయాలని మరియు సమస్యలు మంత్రివర్యుల దృష్టికి తీసుకవచ్చి, వాటి పరిష్కారం చేయించుకుం దామని కోరారు. మండలంలోని రేషన్ డీలర్లు అందరు ఇట్టి సభకు తరలివచ్చి, మనఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది:న్యాయమూర్తి నర్సింగ్‌రావు




**విశ్వంభర, ఎల్బీనగర్:** నవ సమాజ నిర్మాతలే ఉపాధ్యాయులు అని, సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమేనని సిటీ చిన్నదావాల న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి నందికొండ నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం(టీపీయుఎస్) ఆధ్వర్యంలో లీగల్ అవగాహన సదస్సు, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న న్యాయమూర్తి నందికొండ నర్సింగ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుకు ఉంటుందని అన్నారు. ఎంతో మంది విద్యార్థులను భవిష్యత్తుకు పునాదులు వేసిది ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు బాధ్యతతో ఉండి విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని పిలుపుని చ్చారు. రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి పి. శ్రీదేవి మాట్లాడుతూ అందరూ చట్టాలపై అవగహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన చట్టాలపై అవగహన కల్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి సత్కరించారు. శ్రీ వేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజ్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, స్వమేధ ఎడ్యుకేషన్ సర్వీస్ నిర్వహకులు ఎం.నర్సింహరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ పెద్ది శివప్రసాద్, తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సిహెచ్ సందీప్ రావు , ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్, కోశాధికారి జార్జ్ పాల్, ఉపాధ్యక్షుడు రాము, జాయింట్ సెక్రటరీ నరేందర్ పాల్గొన్నారు.

## సీఎం అభివృద్ధి చూసి ఓర్వలేకే నిందలు



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130వ డివిజన్ సుభాష్ నగర్లోని తన కార్యాలయంలోటీమ్ అగ్రా అధ్యక్షులు సంఘం వీరేష్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి చూడలేక బీఆర్ఎస్ కార్యకర్తలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో వస్తున్న ఆధారణని చూసి ఓర్వలేక బిఅర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి ని ,కాంగ్రెస్ నాయకుల మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు మా జోలికి కానీ మా సీఎం రేవంత్ రెడ్డి జోలికి గాని వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రాచూసి బీఆర్ ఎస్ నాయకులకి గుండెలో గుబులు పుడుతుందని అన్నారు. సీఎం మీద నిందలు వేస్తున్నారు అని తెలిపారు.

## శివాలయ నిర్మాణానికి రూ.లక్షా 20వేల విరాళం



**విశ్వంభర, కుల్కచర్ల:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి ఆదివారం డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, ఒక లక్ష ఇరవై వేల రూపాయలు చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భారతమ్మ భీమ్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయా అభివృద్ధికి తన వంతు విరాళం అందజేసినట్లు తెలిపారు. దైవచింతలతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. మాజీ ఎంపీటీసీ ఆనందం, గ్రామ పెద్దలు మంతయ్య, కాశీనాథం, ప్రకాష్, ప్రేమ్ కుమార్, మనీ, వినోద్ కుమార్ ,శివ, ఈశ్వరయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ సవరణ జీవో1267 నిబంధనలను మార్చాలి





**విశ్వంభర, రామన్నపేట:** తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదం డ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా, అశాస్త్రీయమైన జి.ఓ. 1267 అమలు చేయాలని, పాఠశాల విద్యా డైరెక్టర్ జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇవ్వడం సరికాదని, ఆ జీవో ప్రకారం చేసే సర్దుబాటు ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు లచ్చుమల్ల వెంకన్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కడెం సోమయ్య, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల బిక్షమయ్య, కోశాధికారి పాల్వంచ హరికిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు రామన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు, ఇద్దరు ఉపాధ్యాయులు, అదే విధంగా 60 మంది విద్యార్థులకు, కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం అని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని వారు కోరారు. నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ప్రభుత్వం రేషనలైజేషన్ నిబంధనలు తీసుకురావాలని, వెంటనే ఆ విధమైన ఉత్తర్వులు ఇవ్వాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేదంటే ప్రతీ గ్రామంలో బడి ఉండాలనే ప్రభుత్వ ఆలోచనను ప్రభుత్వమే నీరు కార్చినట్లు అవుతుందని ప్రాథమిక స్థాయిలో బడులు మూతపడుతాయని తెలిపారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీలు



**విశ్వంభర,మహేశ్వరం:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొ నిమహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలోనిర్వహించినటువంటి రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరాన్ని రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశహితం కోసం, సమాజం కోసం పనిచేసే పార్టీ అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన దేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పల్లె పల్లెలో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోరెడ్డి అర్జున్, స్థానిక కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, రాజమోని రాజు ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మధుమోహన్ గుప్తా, శ్రీనివాస్, మాధవ రెడ్డి, బుర్ర దిలీప్ గౌడ్, రఘు గౌడ్, చింతల రాఘవేందర్ ముదిరాజ్, మునవత్ దేవేందర్, పాల్గొన్నారు.

## మేడిగడ్డ బరాజ్‌కు పెరిగిన వరద



**విశ్వంభర, మహదేవపూర్ :** కొద్ది రోజులుగా వర్షాలుతగ్గుముఖం పట్టడంతో మేడిగడ్డ బరాజ్ కు వరద తగ్గింది. కాగా, ఎగువన కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద స్వల్పంగా పెరిగింది(Flood rises). ఆదివారం 1,06, 640 క్యూసెక్కుల ప్రవాహం రాగా, బరాజ్‌లోని మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత ప్రవాహం రివర్ బెడ్ నుంచి సముద్ర మట్టానికి 90.20 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్నది.

# ప్రతి జర్నలిస్ట్‌కి అండగా టీజేయూ




**విశ్వంభర,ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని స్థానిక ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశానికి టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశం ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్‌కి టీజేయూ అండగా ఉంటుందని అన్నారు. టీ జే యూ అని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు సారథ్యంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు కట్టించి ఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని గౌరవ వేతనం కూడా ఇవ్వాలని, కుటుంబాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. సమావేశం అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, టీజేయూ జిల్లా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి, టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి, టీజేయూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్, టీజేయూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్, టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్, టీజేయూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్, టీజేయూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్, టీజేయూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్, టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , వస్తుపుల నరేష్ , నోముల మల్లేష్ గౌడ్, నోముల క్రాంతి గౌడ్, టీజే యూ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్, టీజేయూ మండల ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి, టీజేయూ మండల కార్యదర్శి సూదగాని హరికృష్ణ , టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు చిలుకూరి మోహన్ , సూరిగళ్ల రమేష్, టీజేయూ అడ్డగుడూర్ మండల అధ్యక్షులు చింత సుధాకర్, టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి కాటుకురి వేణు, టీ జే యూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్, టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు పిడుగు బాబు, టీజే యూ మోట కొండూరు మండల ఉపాధ్యక్షులు అక్బర్, టీ జే యూ మోత్కుర్ మండల కమిటీ సభ్యులు చింతల నర్సయ్య, జక్కుల పరుష రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఆహ్వానం



**విశ్వంభర, హైదరాబాద్:** యాదాద్రి భువనగిరి జిల్లా రమణేశ్వరం మహాక్షేత్రంలోని శ్రీ శివశక్తి షిరిడీసాయి అనుగ్రహ మహాపీఠంలో దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ప్రతిష్టించబోతున్న శ్రీచక్ర మహాఆలయమును అక్టోబర్ 13న ఆవిష్కరించాలని కోరుతూ పీఠం నిర్వాకులు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు శివ క్షేత్రం మహాత్మ్యమును, ప్రాశస్త్యాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 12 అంగుళాల 1008 పంచలోహ శ్రీచక్రాలు ప్రతిష్టించనున్నట్లు వారు సీఎంకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శివశక్తి షిరిడీ సాయి అనుగ్రహ మహాపీఠం కృషిని అభినందించారు. ఈ క్షేత్రం దేశంలోనే గొప్ప శైవక్షేత్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ పీఠంలోని గోశాలలో గోవుల సంరక్షణకు చేపడుతున్న చర్యలను మంత్రి సురేఖ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గోశాలలోని గోవుల నుంచి సేకరించిన పాలతోనే 2000 శివలింగాలకు ప్రతినిత్యం అభిషేకాలు నిర్వహించడంతో పాటు ఉపాసనలు, నిత్యాన్నదాన కార్యక్రమాలు చేపడుతుండటం గొప్ప విషయమని మంత్రి సురేఖ ప్రశంసించారు.

## శరీరాన్ని ఆయుధంగా మలుచుకునే అద్భుత విద్య కుంగ్ ఫు



విశ్వంభర, షాద్‌నగర్: షాద్ నగర్ పట్టణంలోని ఈగల్ కుంపు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు గ్రీన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఓపెన్ నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ 2024 కు ముఖ్యఅతిథిగా న్యాయవాది, సోషల్ యాక్టివిస్ట్ మాత జానకమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాత జానకమ్మ తన వంతు సహాయార్థంగా 800 మంది కుంగ్ ఫు విద్యార్థులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంతమందికి ఒకేసారి అన్నప్రసాద వితరణ కార్యక్రమం తన చేతుల మీదుగా జరుగుతున్నందుకు తను ఎంతోఅదృష్టవంతురాలని ఇలాంటి భాగ్యం ఇక ముందు ఎప్పుడూ కలిగిన నా వంతు సహాయం చేస్తానని, విద్యార్థులు శరీరాన్ని ఆయుధంగా మలుచుకునే అద్భుతమైన టెక్నిక్ లతో కూడుకున్న కుంగ్ ఫు విద్యను నేర్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,చదువుతోపాటు విద్యార్థులు మిగతా రంగాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించడం ద్వారా వారికి రేపటి భవిష్యత్తు ఎంతో అద్భుతంగా ఉంటుందని ఆమె తెలిపారు. కుంగ్ ఫు విద్యలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న తీరుకు ఆమె చాలా సంతోషపడ్డారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**విశ్వంభర భూపాలపల్లి:** భూపాలపల్లి పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల 2004 ది2006 విద్యా సంవత్సరానికి చెందిన సీ ఈ సీ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం స్థానిక బి ఆర్ ఎస్ భవన్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ బిలుగు రాజేశ్వర్ ప్రిన్సిపాల్ నరసింహస్వామి డైరెక్టర్లు బానోతు బాలునాయక్, రెడ్డి రవీందర్, సురేష్ ,భాను ప్రకాష్ అధ్యాపకుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 20 సంవత్సరాల క్రితం ఇంటర్ విద్యను పూర్తి చేసిన విద్యార్థులు నేడు వివిధ స్థాయిలలో పనిచేస్తూ ఉంటూ వారి విలువైన సమయాన్ని ఆత్మీయ సమ్మేళనం కోసం కేటాయించారు. అధ్యాపకులకు పూల బొకేలు ,మెమెంటోలు అందజేస్తూ శాలువాలతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో పిల్లలు చేసిన నాట్యం ,డాన్సులు అందర్నీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమాన్ని 40 రోజులుగా 80 మంది విద్యార్థిని విద్యార్థులను కోఆర్డినేషన్ చేసిన బానోత్ రాజ్ కుమార్ ,నారా సత్యనారాయణ, కూనమల్ల తిరుపతి, జిల్లాల తిరుపతి ,బుర్ర స్రవంతి తదితరులు చివరకు విజయవంతం చేశారు. వీరినీ కరస్పాండెంట్, డైరెక్టర్లు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు శాలువాలతో సత్కరించారు.

## విశ్వకర్మ మహాయజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, మహేశ్వరం:** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ అడవి రెడ్డి గార్డెన్లో జరిగిన విశ్వకర్మ మహాయజ్ఞం పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డికి విశ్వకర్మ కుటుంబ సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. మహేశ్వరం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ అరవింద్ శర్మ. బడంగ్పేట్ మున్సి పల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆర్కే పురం అధ్యక్షులు నాగేష్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగు రామి రెడ్డి సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, విశ్వకర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహా హెూమంలో పాల్గొన్న అందెల శ్రీరాములు



**విశ్వంభర, మహేశ్వరం:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతిని పురస్కరించుకొని విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టువంటి మహా హెూమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సంఘం సభ్యులు శ్రీరాములుని ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా, సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు, సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పులిపినిచ్చారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, విశ్వకర్మ సంఘం సభ్యులు కుమార స్వామి, బిజెపి, బీజేవైఎం నాయకులు వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుల సంఘాల భవనాలు నిరుపేదలకు ఉపయోగపడాలి: ఎమ్మెల్యే బీఎల్ఆర్



**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ నందు గౌడ సంక్షేమ సంఘం భవనం నిర్మాణం ఆగిపోవడంతో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి 10 లక్షల రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఆదివారం భవన పునర్నిర్మాణం భూమి పూజ నిర్వహణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులు అందరూ కలిసి కట్టుగా ఐకమత్యంతో ఉండాలని భవన నిర్మాణానికి మా వంతు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని అన్నారు. కులసంఘాల భవనాలను కేవలం మీటింగ్‌ల కోసమే అనట్టుగా కాకుండా సంఘంలోని పేద కుటుంబాలకు ఆసరాగా వారి వివాహాలకు, శుభకార్యాలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి



**విశ్వంభర, వికారాబాద్:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10సంవత్సరాలైనా నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించకుండా వారికి తీరని అన్యాయం జరిగిందని ఆదివారం జానపద కళాకారుల వికారాబాద్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్‌లో కళాకారుల నిరుద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఆత్మీయ అతిథులుగా పి ఆనంద్ మాదిగ, రాష్ట్ర నాయకులు అనువాజ్ వెంకటేశం ,హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా మా వంతు ఖమ్మంలో జరిగిన వరద బీభత్సాన్ని దృష్టిలో పెట్టుకొని మా వంతుగా కొంత వరద బాధితులకు నిధులు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్ కి ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు మమత, అంజిలప్ప, కృష్ణ, శ్రీనివాస్, పెంటప్ప, విజయ్, రాజశేఖర్, అనిత, రేణుక నర్సింలు పాల్గొన్నారు.

## మల్లన్న దర్శనం.. భక్తుల పరవశం



**విశ్వంభర, చేర్యాల:** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతోసందడిగా మారింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన శివ నామస్మరణలతో శైవక్షేత్రం పులకరించింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 15వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీశ తెలిపారు.శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.

# స్థానిక ఎన్నికలే తొలి సవాల్

- సత్తా చాటకుంటే భవిష్యత్తు ఎన్నికల్లో నో టికెట్
- గాంధీ భవన్ సమీక్షలో నూతన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**విశ్వంభర, హైదరాబాద్:** పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న తరువాత, మహేశ్? కుమార్ గౌడ్ మూడు ఉమ్మడి జిల్లాల పార్టీ నాయకులతో సమావేశమై తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. గాంధీ భవన్‌లో శనివారం రోజంతా జరిగిన వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నాయకులతో వేర్వేరుగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇంఛార్జి కార్యదర్శులు, ఆయా జిల్లాల ఇంఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంఛార్జిలు పాల్గొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఓట్ల వివరాలను దగ్గర పెట్టుకుని సమీక్ష నిర్వహించారు. అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా పార్టీ బలాబలాలు ఏవిధంగా ఉన్నాయో ఆరా తీశారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇంఛార్జిలు, స్థానిక నాయకత్వాల మధ్య ఉన్న అంతరాలు తదితర అంశాలపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటకుంటే భవిష్యత్తు ఎన్నికల్లో టికెట్లు ఉండవని ఖరాఖండిగా చెప్పినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మారినా అధికారుల వైఖరిలో మార్పు లేదు.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన చాలా మంది నాయకులు స్థానికంగా అధికారులు చెప్పిన మాట వినడం లేదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం మారినా అధికారుల వైఖరిలో మార్పు రాలేదని ఫిర్యాదు చేశారు. ఏదైనా చేయదగిన పని చెప్పినా చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారని సమాచారం. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజకవర్గ ఇంఛార్జి ఇందిర మధ్య ఇప్పటికీ విబేధాలు కొనసాగుతున్నట్లు పీసీసీ దృష్టికి రావడంతో, ప్రత్యేకంగా కూర్చొని మాట్లాడదామని చెప్పినట్లు సమాచారం. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, నెమెళ్ల శ్రీను మధ్య కూడా సఖ్యత లేనట్లు తెలుస్తోంది. త్వరలో పరిష్కారం లభిస్తుందని దీపాదాస్ మున్షీ స్పష్టం చేశారని సమాచారం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రధానంగా స్థానిక పోలీసు కమిషనర్ తీరుపై పలువురు నాయకులు పీసీసీ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చాలా మంది నాయకులు అధికారుల వైఖరి పట్ల ఫిర్యాదు చేసినట్లు సమాచారం. బాల్కొండ నియోజక వర్గం పరిధిలో నాయకత్వ వివాదం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అక్కడ సునీల్ రెడ్డి, మోహన్ రెడ్డిల మధ్య సఖ్యత లేకపోవడం కార్యకర్తల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో ప్రత్యేకంగా కూర్చొని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# మూసీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత..

## వరదలో చిక్కుకున్న పశువుల కాపరులు



**విశ్వంభర, హైదరాబాద్:** అధికారుల నిర్లక్ష్యం పశువుల కాపరులప్రాణాల మీదకు తెచ్చింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా అధికారులు మూసీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడంతో పశువుల కాపరులు వరదలో చిక్కుకుపోయారు. వివరాల్లోకి వెళ్తే..నల్లగొండ జిల్లా కేతపల్లి మండలం భీమారం గ్రామంలోని మూసి వాగులో ఒక్కసారిగా నీరు చుట్టుముట్టడంతో మధ్యలో పశువుల కాపరులు చిక్కుకుపోయారు. వరదలో ఇరవై బర్రెలు కొట్టుకుపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పశువుల కాపరులను ప్రొక్లెయినర్ సాయంతో బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## డాక్టర్ రాజయ్య కమిటీతో కేటీఆర్ భేటీ..



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రజా ఆరోగ్య పరిస్థితుల అధ్యయనం కోసం పార్టీ తరఫున నియమించిన త్రిసభ్య కమిటీతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, సమస్యలను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ఎమ్మెల్యే సంజయ్‌తో మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య నేతృత్వంలో కమిటీని నియమించిన విషయం తెలిసిందే. త్రిసభ్య కమిటీ నేటి నుంచే కార్యాచరణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.గాంధీ హాస్పిటల్‌లో మాతా శిశు మరణాలతో పాటు రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన వైద్య ఆరోగ్య పరిస్థితుల పతనంపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. గాంధీతోపాటు రాష్ట్రంలోని పలు హాస్పిటళ్లను సందర్శించి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసి నిర్మాణాత్మకమైన సూచనలతో కూడిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించనుంది.

## గొల్లగుడిలో గుప్త నిధుల తవ్వకాలు..

### పలు విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులు



**విశ్వంభర, ములుగు** : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం పక్కన ఉన్న గొల్లగుడిలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాలు చేపట్టారు. గుడి పై కప్పును ధ్వంసం చేయడంతో పాటు గుడి లోపల తవ్వకాలు చేపట్టి కొన్ని శిల్పాలను కూడా ధ్వంసం చేశారు. గుడి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఉపయో గించిన నిచ్చెనతోపాటు పలు వస్తువులు లభ్యమ య్యాయి. విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న పురావస్తు శాఖ అధికారులు ఆదివారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏడుపాయల వన దుర్గభవాని మాత సన్నిధిలో భక్తుల సందడి



**విశ్వంభర, పాపన్నపేట:** మెదక్ జిల్లా పాపన్న పేట మండలంలోని పవిత్ర క్షేత్రమైన ఏడుపాయల వన దుర్గభవాని మాత సన్నిధిలోఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. భక్తులు మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యాస్నానాలు చేసి దుర్గమాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమర్చానలు తలనీలాలు, బోనాలు సమర్పించి మొక్కుకున్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయలకు తరలిరావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ బందోబస్తు చర్యలు చేపట్టారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



**విశ్వంభర, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని కొండల మధ్య ఉన్న దామగుండం అటవీ భూములను రాడార్ స్టేషన్ కోసం భారత నావికాదళానికి కేటాయించడాన్ని నిరసిస్తూ ఆదివారం సేవ్ దామగుండం పేరిట హైదరాబాదులో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసనలో ప్రొఫెసర్, మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్‌తో కలిసి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిలు మద్దతు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభిస్తే, వికారాబాద్ అడవుల్లో సహజ వనరులు కోల్పోవడం, ఆహ్లాదకర వాతావరణం కోల్పోవడం, వన్యప్రాణుల మనుగడకు ముప్పు కలగడం వంటి సమస్యలు ఏర్పడుతాయాని గ్రహించిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం 3000 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి 10 సంవత్సరాలు నిరాకరించిందని గుర్తు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న దామగుండంలో రాడార్ స్టేషన్‌ని నిర్మించరాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వికారాబాద్ జిల్లా మీద ఏమాత్రం ప్రేమ ఉన్న రాడార్ ఏర్పాటును అడ్డుకోవాలని అన్నారు.

# పొన్నం గుర్తుకు లేకపోయినా.. కరీంనగర్ రైతులకు తెలుసు



విశ్వంభర, హైదరాబాద్: ఎల్లంపల్లి ప్రాజెక్టు తామే పూర్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ గొప్పలు చెప్పకోవడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో వివక్షకు గురై, పెండింగ్ ప్రాజెక్టుగా మిగిలిన ఎల్లంపల్లి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చిందన్న విషయాన్ని మరిచిపోతున్నారని విమర్శించారు. పేరుకే బ్యారేజి పూర్తి చేశారు తప్ప నీళ్లు నింపింది లేదు, రైతులకు ఇచ్చింది లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను గాలికి వదిలేశారని అన్నారు. 'ఎఫ్‌ఆర్ఎల్ 148 మీటర్ల వరకు భూసేకరణ కాలేదు. పునరావాస కాలనీలు పూర్తి చేయకపోవడంతో ముంపులోకి వచ్చిన గ్రామాల తరలింపు జరగలేదు. కరీంనగర్ మంచిర్యాల రాజీవ్ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జ నిర్మించలేదు. 144 మీటర్లకు నీరు చేరితే పాత లోలెవెల్ బ్రిడ్జ్ మునిగి పోయేది. రాకపోకలు బంద్ అయ్యేవి. మీ హయాంలో ఎల్లంపల్లి బ్యారేజి పూర్తి అయినా పై కారణాల వలన పూర్తి స్థాయిలో నీరు నింపలేక నిరుపయోగంగా ఉండిపోయింది. తెలంగాణ వచ్చాకనే పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేసి, ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించి, ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించి, రాజీవ్ రహదారిపై వేగంగా హై లెవెల్ బ్రిడ్జ నిర్మాణం పూర్తి చేసి ఎల్లంపల్లి జలాశయంలో ఎఫ్ ఆర్ ఎల్ 148 మీటర్ల వరకు 20 టీఎంసీల నీటిని నింపినం.' అని హరీశ్‌రావు అన్నారు. అది తమ ప్రభుత్వం సాధించిన ఘనత అని పేర్కొన్నారు. "తాళం వేసితిని .. గొళ్ళెం మరచితిని" అన్నట్టు మీరు అన్ని ప్రాజెక్టులను అప్పగించినట్టు ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా నిరుపయోగంగా మాకు అప్పగించితే దాన్ని రన్నింగ్ ప్రాజెక్టుగా మార్చామని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, హై లెవల్ బ్రిడ్జీ, రహదార్ల నిర్మాణం కోసం 2,052 కోట్ల రూపాయలు వెచ్చించిందని పేర్కొన్నారు. బరాజ్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎల్లంపల్లి ప్రాజెక్టును ఒక కీలకమైన 'బ్యాలెన్సింగ్ రిజర్వాయర్' గా మార్చిన తర్వాతనే జలాశయం మీద ఆధారపడిన అన్ని ప్రాంతాలకు నీటిని అందించే పని ప్రారంభం అయ్యిందన్నారు. ఇదంతా జరిగింది తెలంగాణ ఏర్పడిన తర్వాతనే అన్న వాస్తవాన్ని పొన్నం ప్రభాకర్ గుర్తించకపోయినా కరీంనగర్ రైతాంగానికి తెలుసు అని స్పష్టం చేశారు. "బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు మీద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రూపకల్పన చేసిన ప్రాజెక్ట్ లో భాగమైన ఎల్లంపల్లి, నంది మేడారం, మిడ్ మానెరు, అనంతగిరి, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లు ఉన్నాయి" అని పొన్నం గారు నిజాయితీగా ఒప్పుకున్నందుకు సంతోషమని హరీశ్‌రావు అన్నారు. ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ చేసినప్పుడు ఎల్లంపల్లి నుంచి కొండపోచమ్మ సాగర్ దాకా అలైన్మెంట్ మార్చలేదని తాము గతంలో ఎన్నోసార్లు చెప్పామని గుర్తుచేశారు. %జఔజ% సలహాల మేరకు ఈ ఆన్ లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచామన్నారు. మీరు ప్రతిపాదించిన ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టులో మొత్తం జలాశయాల నిల్వ సామర్థ్యం కేవలం 14 టీఎంసీలే కానీ.. రీ ఇంజనీరింగ్ తర్వాత 141 టీఎంసీలకు పెరిగిందన్నారు. ఆ పెరిగిన జలాశయాల్లోకి ఈ రోజు నీటిని నింపగలిగారని అన్నారు. అవి ఎల్లంపల్లి నుంచి లిఫ్ట్ చేసినా కూడా మీరు వినియోగించింది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం అయిన సదుపాయాలనే కదా అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి అప్పుడు ప్రాణహిత-చేవెళ్లలో భాగంగా ఉండేది. రీ ఇంజనీరింగ్ తర్వాత ఇప్పుడు కాళేశ్వరంలో భాగమైందన్నారు. అవి కాళేశ్వరంలో భాగమైన ఎల్లంపల్లి నుంచి ఎత్తిపోసిన నీళ్లే అయినా కాళేశ్వరం వ్యవస్థ ద్వారా చేరిన గోదావరి నీళ్లే కదా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తిపోతల ప్రక్రియ అర్థం అయితే పొన్నం ఈ రకంగా "ఇవి కాళేశ్వరం నీళ్ళు కావు" అనేవాడు కాదని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంలో ఎత్తిపోతల ప్రక్రియ గురించి కూడా గతంలో అనేక సార్లు వివరించామని.. అయినా అదే పాత పాట పాడుతూనే ఉంటారని అన్నారు. ' పొన్నం మళ్లీ.. మళ్ళీ చెపుతున్నాను. శ్రీరాంసాగర్ వద్ద వరద ఉంటే, నీటి లభ్యత ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు-1, లింకు-2 లో పంపులు నడుపరు. ఒకవేళ శ్రీరాంసాగర్ వద్ద నీరు లేకపోతే, ఎల్లంపల్లి వద్ద నీటి లభ్యత ఉన్నట్టయితే లింకు-1 లో పంపులు నడపరు. లింకు-2 నుంచే ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు, అక్కడి నుంచి లింకు-4లో ఉన్న పంపుల ద్వారా అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ కు నీటిని లిఫ్ట్ చేయడం జరుగుతుంది. ఈ రెండు చోట్ల నీరు లేని కాలంలోనే లింకు-1 లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ నుంచి ఎల్లంపల్లికి, అక్కడి నుంచి లింకు-2 లో పంపింగ్ ద్వారా మిడ్ మానేరుకు, అక్కడి నుంచి లింకు-4 లో పంపింగ్ ద్వారా ఎగువన ఉన్ననాలుగు జలాశయాలకు, శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ద్వారా శ్రీరాంసాగర్ కు, మల్లన్నసాగర్ నుంచి నిజాంసాగర్ కు, బస్వాపూర్ కు నీటిని పంపడం జరుగుతుంది. ఇదీ కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్న వెసులుబాటు.' అని తెలిపారు 'ఈ ఏడు శ్రీరాంసాగర్ వద్ద, ఎల్లంపల్లి వద్ద నీటి లభ్యత ఉన్న కారణంగా ఎల్లంపల్లి నుంచే నీటిని పంపింగ్ చేయగలిగినారు. అయితే ప్రకృతి అన్ని సీజన్లలో ఈ రకంగా సహకరించే అవకాశం లేదు. ముఖ్యంగా రబీ సీజన్‌లో నీటిని మేడిగడ్డ వద్ద నుంచే లిఫ్ట్ చేయవలసి ఉంటుంది. కాళేశ్వరం మొత్తంగా ఒక సమగ్ర గోదావరి వ్యాలీ అభివృద్ధి ప్రాజెక్టుగానే చూడాలి తప్ప విడివిడి ప్రాజెక్టులుగా చూడటం అనేది అవగాహనారాహిత్యం అవుతుంది. ఈ సంగతిని పొన్నం, ఇతర కాంగ్రెస్ నాయకులు గమనిస్తే మంచిది' అని హరీశ్‌రావు అన్నారు. ' కాళేశ్వరంలో ప్రాజెక్టులో ఒక చిన్న భాగమైన మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగిపోతే కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కుంగిపోయినట్టు, ప్రాజెక్టు మీద ఖర్చు చేసిన లక్ష కోట్లు వృధా అయిపోయాయని పెద్ద ఎత్తున ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించిన కాంగ్రెస్ నాయకులు అదే కాళేశ్వరం వ్యవస్థను మాత్రం బ్రహ్మాండంగా వినియోగించుకుంటున్నారు. వారు ప్రచారం చేసిన "కాళేశ్వరం ప్రాజెక్టు వృథా" అన్న సిద్ధాంతాన్ని వారే అబద్ధమని నిరూపిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉత్తర తెలంగాణకు జీవధార అని చెప్పకనే చెపుతున్నారు. నేను మొన్నమల్లన్నసాగర్ ను సందర్శించినప్పుడు ఈ మాటనే అన్నాను. నేను నిజాలే చెప్పాను తప్ప మీ లెక్క అబద్దాలు చెప్పలేదు. దానికి పొన్నం భుజాలు తడుముకొని "మేము ఎత్తిపోసింది కాళేశ్వరం నీళ్ళు కావు ఎల్లంపల్లి నీళ్ళు" అని నీళ్ళు నమిలిండు. ఎల్లంపల్లి నీరే అయినా అవి కాళేశ్వరం నీళ్లే.. ఎత్తిపోసింది కాళేశ్వరం పంపింగ్ వ్యవస్థ ద్వారానే అని ఒప్పుకోండి పొన్నం. ఇంత అద్భుతంగా పని చేస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగం ఎట్లా అవుతుంది ? కాళేశ్వరం ఉపయోగం ఏమిటో రైతాంగానికి, ప్రజలకు తెలుసు. తెలువనిది మీకు, మీ సహచరులకు. తెలువదన్న సంగతి కూడా మీకు తెలువదు' అని హరీశ్‌రావు అన్నారు. ఉత్తర తెలంగాణ సీనియర్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ కాళేశ్వరం ప్రాజెక్టులో లింకు-1 పునరుద్దరణపై దృష్టి పెట్టాలని హరీశ్‌రావు సూచించారు. పునరుద్ధరణ పనులు పూర్తి చేసి 2025 వానాకాలం పంట కాలానికైనా లింకు-1 ని వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. అది కదా మీ ప్రభుత్వం చేయవల్సింది. ఈ పని పూర్తి చేపించి ఉత్తర తెలంగాణ రైతాంగం పట్ల మీ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని సలహా ఇచ్చారు.. కాళేశ్వరం ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందిందో మీ నీళ్ళ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినే అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. అప్పుడే మరచిపోయారా పొన్నం అన్నారు.

# మహిళా భక్తులకు కానుక

## చీరలు అందజేసిన మాజీ సర్పంచ్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం)** : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూ రు(ఎం)మండల కేంద్రంలోని ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవ వేడుకలలో కోలాటం ఆడే మహిళా భక్తులకు కమిటీ సభ్యుల కోరిక మేరకు తాజా మాజీ సర్పంచ్ జన్నాయి కోడే నగేష్ - స్వప్న దంపతులు చీరలను కానుకగా ఇచ్చారు.అదే విధంగా యువకులకు దాతలు రంగ సత్యనారాయణ, మొలుగురి కర్ణకర్, మజ్జిగ బలరాం,మజ్జిగ లక్ష్మణ్ లాల్చీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని భక్తి శ్రద్దలతో గణ నాధుని నిమజ్జనం వేడుకలను పండుగ వాతావరణంలో సంతోషంగా శాంతియుతంగా అందరూ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ సిటీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు లోడి మహేష్,ప్రధాన కార్యదర్శి చేపూరి సాయి, ఉపాధ్యక్షులు లోడి మణికంఠ, ఓల్డ్ సిటీ గణేష్ శాశ్వత అన్న ప్రసాద వితరణ దాత జన్నాయికోడే యుగేందర్ కమిటీ సభ్యులు కోరే మల్లేష్,తవిటీ వెంకన్న, సాధు కార్తీక్, మల్ల క్రాంతి,తొండల అనిల్,పంజాల రాజు,కోరే మహేష్,లోడి నిఖిల్,నాతి సాయి ప్రసాద్, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు బాంబుల తయారీదారు అరెస్ట్




**విశ్వంభర, సిరిసిల్ల:** నాటు బాంబులను తయారు చేస్తున్న వ్యక్తితోపాటు జంతువులు, వణ్యప్రాణులను వేటాడుతున్న( ముఠాను పోలీసులు పట్టుకున్నారు. 24 గంటలు గడువక ముందే పోలీసులు కేసును ఛేదించి నిందితులను ఆరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాకోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో చందుర్తి సీఐ వేంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన ముడికె మల్లేశం అనే రైతుకు చెందిన బర్రె నాటు బాంబు కొరుకగా అది పేలడంతో ప్రాణాలు కోల్పోయింది. దీంతో సదరు వ్యక్తి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.అదే గ్రామానికి చెందిన పిట్టల రాజలింగం అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా నాటు బాంబులను తయారు చేస్తూ విక్రయిస్తున్నాడు. ఇటీవల సిరిసిల్ల రూరల్ మండలం చిన్న బోనాలకు చెందిన పడిగె లస్మయ్య, తుమ్మల కనుకరాజు, సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్య అతని వద్ద నాటు బాంబులు కొనుగోలు చేశారు. ఈ క్రమంలో వీరంతా వారివారి అటవీ ప్రాంతాల్లో నాటుబాంబులను గొర్రె పేగులకు చుట్టి జంతువులకు ఎరవేసి ఉంచుతున్నారు. దీంతో అటవీ జంతువులు వాటిని కొరికితే పేలడంతో అక్కడికక్కడే మృతి చెందగా, వాటి ద్వారా వచ్చే మాంసాన్ని గుట్టుచప్పుడు కాకుండా విక్రయించి డబ్బులు సంపాదిస్తున్నారు. ఇటీవల సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్య పల్లిపిండిలో నాటుబాంబును ఉంచి ధర్మారం శివారులో ఎరవేసి ఉంచాడు. ఈ క్రమంలో అటుగా వెళ్లిన ముడికె మల్లేశం బర్రె బాంబును కొరికి మృతిచెందింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో భాగంగా రాజలింగం వద్ద 7 నాటుబాంబులు, తయారు చేసే గన్ పౌడర్, రూ.2 వేలు, పడిగె లస్మయ్య వద్ద 10 నాటు బాంబులు, తుమ్మల కనుకరాజు వద్ద 10 నాటుబాంబులు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై బీఎన్ఎస్, ఎక్స్‌ప్లోజివ్స్, వన్యప్రాణుల చట్టం ప్రకారం కేసు నమోదు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే, సిరిసిల్ల పోలీసులు సర్దాపూర్‌కు చెందిన మొగిలి అంజయ్యను పట్టుకుని 40 నాటు బాంబులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లుగా ప్రమాణ స్వీకారం చేసిన అయిన్ల చైతన్య మహేందర్ రెడ్డి మరియు పచ్చిమట్ల మదార్ గౌడ్‌లను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్, మండల మత్స్యశాఖ అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోత గాని మల్లేశం, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు పరకాల అంజయ్య ,తవిటి మురళి, మురారిశెట్టి రాజు, కోరే మల్లేశం, పరకాల భాస్కర్, తవిటి వెంకటేశ్వర్లు, గడ్డం హరీష్, చేపూరి సాయి సోమేశ్వర్ పాల్గొన్నారు.

## మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కమిటీ సభ్యుడు, అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు, కొరవి మండల కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ ఆలా ఆశయ సాధనకై ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న పిలుపునిచ్చారు. కామ్రేడ్ ఆలా సంతాప సభ పార్టీ సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ సామ పాపయ్య అధ్యక్షతన కొరవి మండలం రాజోలు గ్రామ శివారు బాలు తండ గ్రామంలో నిర్వహించడం జరిగింది. సంతాప సభకు ముఖ్యఅతిథిగా మండల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ ఆలా మరణం తన కుటుంబానికే కాక విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు తీవ్రమైన లోటు కామ్రేడ్ ఆలా 40 సంవత్సరాలుగా విప్లవ పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ లో కొనసాగుతున్నాడు. ప్రజల కష్టాలు, కడగండ్లు పోయి దోపిడీ, పీడన లేని సమసమాజం రావాలంటే విప్లవ మార్గమే సరైనదని నమ్మాడు, దానికోసం తన తుది శ్వాస వరకు పోరాడాడు. ఇట్టి కార్యక్రమంలో సామ పాపయ్య, లింగన్న, సైదులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి: ఎమ్మెల్యేకు వినతి



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ఇ ళ్ల లబ్ధిదారులు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను కలిసి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానన్నారు. ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పొందిన లబ్ధిదారులు కొందరు ఇప్పటికే వారి కేటాయించిన ఫ్లాట్లలో నివసిస్తున్నారని వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

## విశ్వకర్మలు సాహసానికి మారుపేరు: ఎంపీఈటెల



**విశ్వంభర, ఉప్పల్:** విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞమహోత్సవ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. విశ్వకర్మలు సాహసానికి మారుపేరు అన్నారు. మానవుడికి అవసరం అయిన అన్నీ కలిపించిన వాడు విశ్వకర్మ అని కొనియాడారు. వ్యవసాయానికి అవసరం పనిముట్లు అన్నీ తయారుచేసిన వారు, ఇళ్ళు కట్టించి నీడ నిచ్చారు, మగ్గాన్ని తయారు చేసి గుడ్డ నేయడానికి ఉపయోగపడ్డవారు విశ్వకర్మలన్నారు. బాధలో ఉండి దుఃఖాన్ని అనుభవిస్తున్న వారిని గుర్తించి వారికి అండగా ఉండే ప్రయత్నం చేద్దామన్నారు. ఉప్పల్ భగాయత్ ఉండే కేంద్రం అందరికీ భరోసా కలిపించే వేదిక కావాలన్నారు. నా సంపూర్ణ సహకారం మీకు ఉంటుందన్నారు. మీ బిడ్డగా ఉంటానన్నారు. హుజురాబాద్ ఎన్నికల్లో, మల్కాజిగిరి ఎన్నికల్లో మీరందరూ నాకు మద్దతు ఇచ్చినందుకు ధన్యావాదాలు తెలిపారు. వెంకటచారి, రవి ప్రశాంత్, రామకృష్ణ, సూర్యప్రకాశ్ చారి, మదన్ మోహన్, కృష్ణమా చారి, రాఘవ చారి, లక్ష్మాచారి, గణేష్ చారి, వేణుగోపాల్, సతీష్, జంగాచారి పాల్గొన్నారు.

## నిధుల మంజూరుకు కృషిచేస్తా



**విశ్వంభర, ఆమనగల్లు:** అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తాండకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆదివారం కాంగ్రెస్ నాయకుడు విజయ్ రాథోడ్ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. త్రిబుల్ ఆర్ విషయంలో రైతుల కు మద్దతుగా ఉంటానని నన్ను గెలిపించిన ప్రజల కోసం పోరాడుతానని ప్రజల అవసరాల కనుగుణంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# తెలంగాణ జన సమితిని బలోపేతం చేయాలి

## సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్



విశ్వంభర చివ్వెంలః ప్రజాస్వామ్య ప్రక్రియను పరిహాసం చేస్తూ డబ్బులు మద్యం పంపిణీతో ఎన్నికల జాతరలు నిర్వహిస్తున్నారని ఈ అవినీతితో కూడుకున్నటువంటి ఎన్నికల రాజకీయాలను ప్రక్షాళన చేయుట కొరకే తెలంగాణ జన సమితి పార్టీని స్థాపించడం జరిగిందని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ అన్నారు. ఆదివారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ ప్లీనరీ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అక్రమ మార్గాల్లో డబ్బులు సంపాదించి ఎన్నికల్లో ఖర్చు చేస్తూ మళ్లీ డబ్బులు సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఈ సాంప్రదాయక రాజకీయ నాయకత్వాన్ని పక్కకు తప్పించి స్వచ్ఛమైన రాజకీయాల కొరకు పారదర్శతో కూడిన పరిపాలన కొరకు యువతను ప్రోత్సహించి గ్రామస్థాయి నుండి అన్ని చట్టసభలలో యువత క్రియాశీలకంగా ఉండేటట్టుగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో చివ్వెంల మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో చదువుకున్న యువకులను ప్రోత్సహించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిటట్లుగా సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధనతో పాటు సామాజిక ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మాణం కొరకు తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం నాయకత్వంలో ముందుకు సాగాలని ఆయన కోరారు. నూతనకమిటీ ఎన్నిక..మండల పార్టీ అధ్యక్షులు సుమన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో తెలంగాణ జన సమితి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు .మండల పార్టీ అధ్యక్షులుగా ధరావత్ సుమన్ నాయక్,ఉపాధ్యక్షులుగా బలుగురు గోపి, కార్యదర్శిగా జగన్ యాదవ్,రైతు జన సమితి మండల అధ్యక్షులుగా మూడు మన్సూర్ నాయక్, యువజన సమితి మండల అధ్యక్షునిగా రెడ్యానాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్,యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్,సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న ,విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్,రాష్ట్ర నాయకులు డప్పు గోపి,లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్ నాయక్, రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పానుగోటి సూర్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి గోపి,నాయకులు యాకూబ్ రెడ్డి,సైదా నాయక్, నాగు, ఏనుగు మదుసూధన్ రెడ్డి, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## పుష్పక్ ప్రయాణికులకు 10% రాయితీ




**విశ్వంభర, హైద రాబాద్:** హైదరాబాద్ నగరం లోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం ఎంతో మంది ప్రయాణికులు శం షాబాద్ ఎయిర్ పోర్టుకు పుష్పక్ బస్సుల్లో వెళ్తుంటారు. వారి కోసం బస్సు టికెట్ ధరలో 10శాతం డిసౌంట్ ఇవ్వనున్నట్టు టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది.ముగ్గురు లేదా అంతకన్నా ఎకువ మంది కలిసి గ్రూప్‌గా వెళ్తే.. వారికి అదనంగా మరో 10 శాతం కలిపి మొత్తం 20 శాతం డిసౌంట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ ఆఫర్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులకు వర్తించనున్నట్టు తెలిపింది.

## తిరుపతి లడ్డూ అపవిత్రం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్లలోని హిందూ సామాజిక సేవకర్త గోపి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు జీడిమెట్ల వద్ద దుర్గ మాత ఆలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు వారి మిత్రబృందంతో కలిసి ర్యాలీ నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్నటువంటి లడ్డు కల్తీ విషయంపై హిందువులందరూ ఆగ్రహంతో ఉన్నారని మతం కాని వారిని అధికారిగా నియమించడం వల్ల డబ్బులకు ఖకృత్తి పడి ఇష్టానుసారం వివరించిన వారిని చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎలాంటి కాలయాపన చేయకుండా కల్తీ వెనక ఉన్న ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలంగాణ హిందూ ధర్మంగా తమ పోరాటం ప్రారంభమైందని తిరుమల వెంకన్న భక్తుడిగా ప్రతి ఒక్కరు లడ్డు ప్రసాదంపై స్వామివారిని దర్శించుకున్న తర్వాత చేస్తున్న ప్రయత్నం అంతా ఇంత కాదని లడ్డు ప్రసాదంలో ఉన్నటువంటి గొప్ప ఖ్యాతిని హిందువులం కాపాడమని దానిని ఈరోజు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా లడ్డు కల్తీపై యావత్ హిందువులు కోపంగా ఉన్నారని నిరసన కార్యక్రమాలు జరగక ముందుకే పాలకవర్గంపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారన్నారు హిందుసామాజిక సేవా కార్యకర్త గోపితో పాటు నాగేష్. అశ్విన్ రాజు కృష్ణ.శఖర్.డి.డి.రాజు పాల్గొన్నారు.

## అయోధ్యలో పూజలకు శంకరాచార్య తిరస్కరణ

**అయోధ్య:** రామ జన్మభూమిలోని రామాలయంలో పూజలు చేసేందుకు ఉత్తరాఖండ్‌లోని జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి ఆదివారం తిరస్కరించారు. నిర్మాణం పూర్తి కాని దేవాలయంలో తాను పూజలు చేయనని చెప్పారు.అవిముక్తేశ్వరానంద ఆదివారం అయోధ్య నుంచి గోధ్వజ స్థాపన భారత్ యాత్రను ప్రారంభించారు. అయోధ్యలోని సాధు, సంతులతో సమావేశమయ్యారు. గోరక్షణ కోసం చట్టాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు.

# ప్రజల్లో ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వాలనిసూచిస్తున్నా: సీఎం రేవంత్




**విశ్వంభర, హైదరాబాద్:** ట్రైడెంట్ హొటల్లో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి మాట్లాడారు. "పీసీసీ అధ్యక్షుడిగా నా ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం. ఎనిమిది లోక్ సభ సీట్లు గెలిచాం. మహేష్ కుమార్ గౌడ్ను రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యవాదాలు. పార్టీ నాయకత్వం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రజల్లో ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వాలని పీసీసీకి సూచిస్తున్నా. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చాం. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయి. ప్రధానిని ఓడించాల్సిన తరుణంలో మహేష్ కుమారౌడ్ బాధ్యతలు చేపట్టారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్గాంధీ బలమైన ఆలోచన. రాహుల్ ఆలోచన మేరకు బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులను నియమించాం. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందే. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్ నాయకత్వంలో సంఘాన్ని ఏర్పాటు చేశాం. సుప్రీం తీర్పును అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది.దేశంపై నాలుగోసారి పట్టు సాధించడానికి మోదీ ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగోసారి గెలవడం కోసమే మోదీ జమిలి ఎన్నికలు తీసుకువస్తున్నారు. జమిలి ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి. తొమ్మిది నెలల్లో ఒక్కరోజు కూడా నేను సెలవు తీసుకోలేదు. ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజుల్లో రూ. 18వేల కోట్ల రైతు రుణమాఫీ చేయలేదు. రైతు రుణ విముక్తి కావడమే ప్రభుత్వ లక్ష్యం. ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకురాబోతున్నం. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు. ఇస్తాం. అధికారం కోల్పోయి ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోంది. ఇన్చార్జ్ మంత్రులు వారానికి రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలి" అని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచకుంటే యుద్ధమే

### 42 శాతం పెంచాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘం నేత ఆర్ కృష్ణయ్య

### తెలంగాణ చివరి ఓసీ సీఎం రేవంత్‌రెడ్డే: తీన్మార్ మల్లన్న



విశ్వంభర, హైదరాబాద్: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచకుంటే రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం తప్పదని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని హెూటల్ అశోకాలో జరిగిన రౌండ్‌టేబుల్ సమవేశంలో ఆయన మాట్లాడారు. కులగణన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడమే లేదని చెప్పారు. మొక్కుబడిగా కులగణన చేస్తామంటే ఒప్పుకునేది లేదని, 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత అన్న నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ చివరి ఓసీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే అవుతారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర క్యాబినెట్‌లోనూ బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎంపీ వీ హన్మంతరావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర నాయకులు లాల్‌కృష్ణ, వివిధ బీసీ సంఘాల నాయకులు వేముల వెంకటేశ్, గుజ్జ సత్యం, ఎర్ర సత్యనారాయణ, శ్రీనివాస్, జనార్దన్, జయంత్‌రావు, జగన్‌మోహన్, రాములు పాల్గొన్నారు.

## ప్రణీత్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



విశ్వంభర, మహేశ్వరంః ఇటీవల కెనడాలో ప్రమాదవశాత్తు మరణించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువకుడు అడపు ప్రణీత్ మృతదేహంవారి నివాసము బాలాపూర్ ఎక్స్ రోడ్ అయోధ్య నగర్ కు చేరుకోవడం జరిగినది. గత రెండు రోజుల క్రితం ఈ విషయం తెలిసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ధైర్యాన్ని చెప్పి రావడం జరిగినది. తదుపరి ప్రణీత్ మృతదేహాన్ని త్వరగా ఇండియా కు తీసుకురావడానికి కృషి చేయాలని సబితా ఇంద్రారెడ్డిని వారి కుటుంబ సభ్యులు కోరటం జరిగినది, సబితా ఇంద్రారెడ్డి వెంటనే కేంద్ర కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఫోన్ ద్వారా తెలియజేసి తొందరగా ప్రణీత్ మృతదేహం త్వరగా ఇండియా కి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగినది. ప్రణీత్ పార్థివదేహం వారి నివాసం చేరుకున్న వెంటనే హు వారి నివాసం వెళ్లి, ప్రణీత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, శోక సంద్రం లో ఉన్న వారి కుటుంబ సభ్యులనుమాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఓదార్చి ధైర్యం చెప్పారు.

## హైదరాబాద్‌లో ఎన్ఐఏ సోదాలు.. ఉగ్రవాది రిజ్వాన్ అబ్దుల్ అరెస్టు




**విశ్వంభర, హైదరాబాద్:** జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు ఆదివారం హైదరాబాద్‌లో తనిఖీలు చేపట్టారు. సైదాబాద్ శంఖేశ్వర్ బజార్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు గంటపాటు సోదాలు నిర్వహించనట్లు తెలుస్తున్నది. ఆగస్టులో ఉగ్రవాది రిజ్వాన్ అబ్దుల్‌ను ఎన్ఐఏ అరెస్టు చేసింది. అతనికి అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్‌తో సంబంధం ఉన్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా గుర్తించింది. రిజ్వాన్ అబ్దుల్ ఐసిస్ తరఫున పుణే నుంచి కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడని తేలింది. అతన్ని ఢిల్లీలోని గంగాబక్ష్ మార్గ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ సమయంలో రిజ్వాన్ నుంచి 30 బోర్ పిస్టల్, 3 కాట్రిడ్జ్‌లు, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత రిజ్వాన్‌పై ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే రిజ్వాన్ తలపై రూ.3లక్షల రివార్డు ఉన్నది. అరెస్టు అనంతరం ఎన్ఐఏ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టింది. రిజ్వాన్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే హైదరాబాద్‌లో ఎన్ఐఏ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తున్నది. సైదాబాద్ శంఖేశ్వర్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో రిజ్వాన్ కొద్దినెలలు ఉన్నాడని ఎన్ఐఏ విచారణలో తేలింది. ఈ క్రమంలో అతన్ని తీసుకొని వచ్చి సోదాలు నిర్వహించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.



## అల్లూరి జిల్లాలో విషాదం..

### జలపాతంలో ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులు గల్లంతు

**విశ్వంభర, అమరావతి :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలోని జల తరంగిణి జలపాతం వద్ద ప్రమాదం విషాదం చోటుచేసుకుంది. జలపాతాన్ని సందర్శించేందుకు వచ్చిన ఎంబీబీఎస్ విద్యార్థులలో ముగ్గురు గల్లంతయ్యారు. ప్రమాదవశాత్తు జలపాతంలో ఐదుగురు విద్యార్థులు కొట్టుకుపోగా, స్థానికులు ఇద్దర్ని కాపాడారు. మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో ఇద్దరు యువతులు, యువకుడు ఉన్నారు. మొత్తం 14 మంది వైద్య విద్యార్థులు ఏలూరు నుంచి విహార యాత్రకు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

## కొడుకు ఫీజు చెల్లించడానికి అడుక్కోవలసి వచ్చింది..

### మనీష్ సిసోడియా ఆవేదన



**న్యూఢిల్లీ:** తన కొడుకు కాలేజీ ఫీజు చెల్లించడానికి సహాయం కోసం తాను అడుక్కోవలసి వచ్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా వాపోయారు. తన బ్యాంకు ఖాతాలో పది లక్షలు ఉన్నప్పటికీ ఈడీ ఫ్రీజ్ చేయడంతో ఈ దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జంతర్ మంతర్ వద్ద జరిగిన 'జనతా కీ అదాలత్' సభలో మనీష్ సిసోడియా మాట్లాడారు. మద్యం పాలసీ కేసులో అరెస్ట్ చేసి ఏడాదిన్నరపాటు జైలులో ఉంచిన తనను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. 'నన్ను విచ్ఛిన్నం చేయడానికి వారు ప్రయత్నించారు. అరవింద్ కేజ్రీవాల్ నన్ను ఇరికించారని నాకు చెప్పారు. మనీష్ సిసోడియా పేరును అరవింద్ కేజ్రీవాల్ చెప్పారని కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ పేరు చెబితే మీరు బయటపడతారని జైలులో నాతో అన్నారు' అని మండిపడ్డారు.కాగా, బీజేపీలోకి మారడానికి తనకు చాలా ఆఫర్లు వచ్చాయని సిసోడియా తెలిపారు. పార్టీ మారకపోతే తనను జైలులో చంపేస్తారని కూడా బెదిరించారని ఆయన ఆరోపించారు. 'నా గురించి ఆలోచించమని, రాజకీయాల్లో ఎవరూ ఎవరి గురించి ఆలోచించరని నాకు చెప్పారు. నా కుటుంబం గురించి, అనారోగ్యంతో ఉన్న నా భార్య, కాలేజీలో చదువుతున్న నా కుమారుడి గురించి ఆలోచించమని నాకు చెప్పారు' అని విమర్శించారు. అయితే రాముడి నుంచి లక్ష్మణుడ్ని దూరం చేసేందుకు మీరు ప్రయత్నిస్తున్నారని, ప్రపంచంలో ఏ రావణుడికి ఇలా చేసే శక్తి లేదని తాను చెప్పానన్నారు.

మరోవైపు 26 ఏళ్లుగా అరవింద్ కేజ్రీవాల్ తన సోదరుడు, రాజకీయ గురువు అని మనీష్ సిసోడియా అన్నారు. ఆప్‌ను విచ్ఛిన్నం చేసేందుకే తనను, పార్టీ సహచరులను అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు. అయితే తమతోపాటు పార్టీని కూడా వారు విచ్ఛిన్నం చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. అరవింద్ కేజ్రీవాల్ మాదిరిగానే తాను కూడా ఎన్నికల్లో ప్రజా తీర్పు తర్వాతే ఢిల్లీ ప్రభుత్వంలో బాధ్యతలు చేపడతానని సిసోడియా స్పష్టం చేశారు.

## శ్రీలంక అధ్యక్షుడిగా దిసనాయకే విజయం

### రెండో ప్రాధాన్య ఓట్లతో గెలుపు.. నేడు ప్రమాణ స్వీకారం




**కొలంబో:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకే (56) విజయం సాధించినట్లు ఎన్నికల కమిషన్ ఆదివారం ప్రకటించింది. శనివారం జరిగిన ఎన్నికల్లో ప్రథమ ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఎవరికీ 50 శాతానికిపైగా ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించి ఈ ఫలితాన్ని ప్రకటించారు. దిస్సనాయకే మార్క్సిస్ట్ జనతా విముక్తి పెరమున పార్టీ నేత. మరికొన్ని పార్టీలతో కలిసి నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) పేరుతో ఎన్నికల్లో పోటీ చేశారు. సమగి జన బలవేగయ (ఎస్‌జేబీ) నేత సాజిత్ ప్రేమదాసపై దిసనాయకే గెలిచారు. శ్రీలంక అధ్యక్షునిగా దిసనాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తారని ఎన్‌పీపీ ప్రకటించింది. "ప్రెసిడెంట్ అనుర దిసనాయకే, ప్రియమైన బిడ్డ శ్రీలంకను మీ సంరక్షణకు అప్పగిస్తున్నాను" అని దిసనాయకేను ఉద్దేశించి విక్రమసింఘే ఒక ప్రకటనలోతెలిపారు.

విద్యార్థి రాజకీయాల నుంచి ఎదిగి...

శ్రీలంక రాజకీయాల్లో పెను సంచలనంగా మారిన అనుర కుమార దిసనాయకే డిగ్రీ చదువుతున్నప్పుడు సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్‌లో చేరి, విద్యార్థి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. 1987లో మార్క్సిస్ట్ ప్రభావిత జనతా విముక్తి పెరమున (జేవీపీ) పార్టీలో చేరారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జేవీపీ ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. శ్రీలంకలో 2022లో ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ప్రజల అసంతృప్తిని ఆయుధంగా మలచుకున్నారు. మార్పు, అవినీతి రహిత సమాజ నిర్మాణం వంటి నినాదాలతో జనాదరణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాల గురించి వివరించడంతోపాటు, దేశంలో జవాబుదారీతనం, వ్యవస్థాగత మార్పులు రావాలని గట్టిగా చెప్పారు.

# శ్రీవారి ఆలయంలో శాంతి హోమం

- ప్రకటించిన సీఎం చంద్రబాబు







విశ్వంభర, తిరుమల : తిరుమల నెయ్యి కల్తీపై సిట్‌తో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అలాగే అందరి సలహాలతో రేపు (సోమవారం) తిరుమలలో శాంతి హోమం చేస్తామని తెలిపారు. సోమవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు హోమం, పంచగవ్య ప్రోక్షణ చేస్తారని సీఎం చంద్రబాబు తెలిపారు.

అదే విధంగా దేవాదాయ శాఖ తరపున అన్ని దేవాలయాల్లోనూ హోమాలు చేయటంతో పాటు నాణ్యత ప్రమాణాలు పరిశీలిస్తామని స్పష్టం చేశారు. ఐజీ ఆపై స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ వేస్తామన్నారు. సిట్ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపడతామని తేల్చిచెప్పారు. అన్ని మతాలను గౌరవిస్తూ ఆయా ప్రార్థనా మందిరాల్లో ఆ మతం వారే బాధ్యతలు నిర్వర్తించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మతసామరస్యం కాపాడేందుకు అవసరమైతే ఓ ప్రత్యేక చట్టం కూడా తెస్తామన్నారు. ఆగమ శాస్త్ర పండితులు, ఇతర నిపుణులతో ఓ ప్రత్యేక కమిటీ వేసి సంప్రదాయాలు కాపాడే దిశగా సిఫార్సులు కోరి వాటిని అమలు చేస్తామని ప్రకటించారు. అన్ని దేవాలయాల్లో మహిళల్ని గౌరవించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భక్తులు మనోభావాలు దెబ్బతినకుండా కాపాడే బాధ్యత తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే దేవుడికి అపచారం చేసే ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవస్థలన్నీ చక్కదిద్దే పద్ధతి ప్రకారం పవిత్ర భావంతో మెనేజ్మెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటామని చంద్రబాబు తేల్చిచెప్పారు. టీటీడీ వినియోగించే నెయ్యిలో కల్తీతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. దోషాల నివారణకు ఆగస్టు 15 నుంచి 18 వరకు పవిత్రోత్సవాలు నిర్వహించామన్నారు. ఆవు నెయ్యి కొనుగోలు విధానాల్లో మార్పులు చేశామన్నారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యి కొనుగోలుకు తగిన చర్యలు తీసుకొన్నామని తెలిపారు. ప్రస్తుతం రూ.475కు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని నందిని, ఆల్ఫా ఫుడ్ సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. 18 మందితో సెన్సరీ ప్యానల్ ఏర్పాటు చేశామని, మూడు నెలల్లో సెన్సరీ ల్యాబ్‌ను కూడా పెట్టినట్లు స్పష్టం చేశారు. నెయ్యి స్వచ్ఛత పరీక్షల్లో నిపుణులను ప్యానల్‌లో నియమిస్తామన్నారు.

ఎన్‌డీడీబీ వాళ్లు టెస్టింగ్ కిట్‌ను విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చారని, తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఐ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. డిసెంబర్ లేదా జనవరిలోగా టెస్టింగ్ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నాణ్యమైన నెయ్యి వాడకంతో లడ్డూలో నాణ్యత పెరిగిందని, అన్నప్రసాదం, లడ్డూ పోటులో కూడా పవిత్రాల సమర్పణ జరిగిందన్నారు. తద్వారా కల్తీ నెయ్యితో వచ్చిన దోషం తొలగిపోయిందన్నారు. భక్తుల ఆందోళన దృష్ట్యా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 నుంచి 10 వరకు తిరుమలలో శాంతి హోమం నిర్వహిస్తామని వెల్లడించారు. లడ్డూ అపవిత్రంపై ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్న ఈవో, నెయ్యిలో కల్తీ ఉందని నివేదికలో తేలిందన్నారు. ఎన్‌డీడీబీ ల్యాబ్ సహకారంతోనే పరికరాలు తీసుకువస్తున్నామని, ప్రస్తుతం తీసుకుంటున్న నెయ్యితో ప్రసాదాలు తయారీ చేస్తున్నామన్నారు.

# ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్

- నంబూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్షకు శ్రీకారం
- 11 రోజుల పాటు కొనసాగనున్న దీక్ష




**విశ్వంభర, గుంటూరు :** శ్రీవారి ప్రసాదం లడ్డూను గత పాలకులు అపవిత్రం చేశారంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఆదివారం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వరస్వామి వారి దివ్యక్షేత్రంలో ఆయన ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదకొండు రోజుల పాటు దీక్ష కొనసాగించి పవన్ కల్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు.

దీక్ష చేపట్టిన తర్వాత ఆలయ ప్రాంగణంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఏ మతమైనా భక్తుల మనోభావాలు దెబ్బతినకూడదని చెప్పారు. ఏ మతంలో ఇలాంటి ఘటనలు జరిగినా తాము పోరాడతామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలను అపవిత్రం చేశారని, రథాలను తగలబెట్టారని ఆరోపించారు. రాముడి విగ్రహం తల తొలగిస్తే నాడు పోరాడిన విషయాన్ని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రసాదాల కల్తీ, నాణ్యత లేమి గురించి గతంలోనే చెప్పామన్నారు.

**పూజా విధానాలనే మార్చేశారు..**

వైసీపీ పాలనలో తిరుమల శ్రీవారి పూజా విధానాలనే మార్చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మండిపడ్డారు. 2019 నుంచి తిరుమలలో నాటి ప్రభుత్వం చాలా మార్పులు చేసిందన్నారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ.500కే ఇచ్చారని ఆరోపించారు. శ్రీవారి మహాప్రసాదంగా భావించే లడ్డూను కూడా కల్తీ చేయడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు.

దోషులకు శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు. ఇంత అపవిత్రం చేసినా మాట్లాడకుండా ఉండాలా అని ప్రశ్నించారు. వేదన కలిగినప్పుడు పోరాడతామని, ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తామని ఆయన తేల్చిచెప్పారు. ఈ విషయంపై క్యాబినెట్ భేటీ, అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇంత ఘోరం జరుగుతుంటే సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఏం చేశారని నిలదీశారు. తప్పులు చేసినవారిని జగన్ ఎలా సమర్థిస్తారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.



## గాజాలో స్కూల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి.. ఏడుగురు దుర్మరణం

**గాజా :** గాజా నగరంలోని ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ సైన్యం దాడుల నేపథ్యంలో మృతులంతా తమ ప్రాణాలను కాపాడుకునేందుకు పాఠశాలలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే, పాఠశాల ఆవరణలో ఉగ్రవాదులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఆదివారం ఉదయం సమయంలో కాఫర్ ఖాస్సెమ్ పాఠశాలపై దాడి జరిగిందని పాలస్తీన అధికారులు తెలిపారు. మరణించిన వారిలో హమాస్ పబ్లిక్ వర్క్స్ అండ్ హౌసింగ్ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మాజెద్ సలీహ్ సైతం ఉన్నారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ ప్రకారం.. దాడి హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకున్నామని.. పౌర ప్రాణనష్టాన్ని తగ్గించడానికి వైమానిక నిఘా, ఇతర చర్యలను ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు.

అయితే, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలను సైనిక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నట్లు ఇజ్రాయెల్ చేసిన వాదనలను హమాస్ తిరస్కరించింది. అదే సమయంలో తమ యోధులు ఇజ్రాయెల్ దళాలపై అనేక దాడులు చేశారని హమాస్ సాయుధ విభాగం తెలిపింది. ప్రస్తుతం అవసరమైన విడి భాగాలు, ఇంధనం కొరత కారణంగా అన్ని ఆసుపత్రుల్లో సేవలు పది రోజుల్లో ఆగిపోవచ్చని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. సెంట్రల్ గాజా స్ట్రిప్ నగరమైన డెయిర్ అల్‌బలాలో నిర్వాసిత మహిళ మాట్లాడుతూ భారీ వర్షాలు తాత్కాలిక శిబిరాలను కూడా ముంచెత్తాయని ఆవేదన వ్యక్తం చేసింది. రోజంతా వర్షం పడితే పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని.. కొత్తగా గుడారాలు ఏమీ వద్దని.. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామన్నారు. దాదాపు పది లక్షల మంది ప్రజలు దీర్ అల్‌బలాహ్‌లో ఆశ్రయం పొందుతున్నారు.

## టిక్కెట్ లేని ప్రయాణికులపై చర్యలు

### పండుగ సీజన్‌లో తనిఖీలకు రైల్వే సిద్ధం

**న్యూఢిల్లీ:** పండుగల సమయాల్లో టిక్కెట్ లేకుండా రైళ్లలో ప్రయాణించేవారిని నిరోధించేందుకు రైల్వే శాఖ సమాయత్తమవుతున్నది. టిక్కెట్ లేకుండా ప్రయాణించే పోలీసులపై కూడా చర్యలకు సిద్ధమవుతున్నది. రైల్వే శాఖ ఈ నెల 20న దేశంలోని 17 జోన్ల జనరల్ మేనేజర్లకు రాసిన లేఖలో దీనికి సంబంధించిన ఆదేశాలను జారీ చేసింది. టిక్కెట్ లేకుండా, అనధికారికంగా రైళ్లలో ప్రయాణించేవారిపై రైల్వే చట్టం, 1989 ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీని కోసం వచ్చే నెల 1 నుంచి 15 వరకు, వచ్చే నెల 25 నుంచి నవంబరు 10 వరకు ప్రత్యేక తనిఖీలను నిర్వహించాలని చెప్పింది. టిక్కెట్ లేని ప్రయాణికుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది.

## హర్యానాలో బీజేపీని ఓడించాలి

### రైతు సంఘాల పిలుపు

**కురుక్షేత్ర:** హర్యానా శాసన సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని రైతు సంఘాలు ఆదివారం పిలుపునిచ్చాయి. సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో పలు రైతు సంఘాలు పిప్లిలో నిర్వహించిన కిసాన్ మహాపంచాయత్‌లో ఈ నిర్ణయం తీసుకున్నాయి. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి తమ డిమాండ్ల సాధన కోసం వచ్చే నెల 3న దేశవ్యాప్తంగా రైల్ రోకో నిర్వహించాలని కూడానిర్ణయించాయి. పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ నుంచి వచ్చిన రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతు నేత సర్వన్ సింగ్ పంధేర్ మాట్లాడుతూ, హర్యానాలో బీజేపీ దురాగతాలకు ప్రతీకారం తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీకి జగన్ లేఖ





**విశ్వంభర, అమరావతి :** తిరుపతి లడ్డూ వివాదంపై దేశవ్యాప్తంగా దుమారం రేగుతోంది. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించారు. దీంతో పొలిటికల్ హాట్ స్పాట్ ఇప్పుడు లడ్డూ పేరచ్చ పీక్స్‌కు వెళ్లింది. కల్తీ వివాదం రాజకీయాలకు మరింత ఆజ్యం పోసింది. తప్పు చేసిన వాళ్లను ఉపేక్షించే ప్రసక్తేలేదంటోంది ప్రభుత్వం. మరోవైపు లడ్డూ వివాదంపై లాజికల్‌గా కౌంటర్ ఇచ్చే ప్రయత్నంచేస్తోంది వైసీపీ. మరోవైపు వైఎస్సార్‌సీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పవిత్రతను దెబ్బతీసేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని ఈ లేఖలో ఆరోపించారు. అంతేకాదు చంద్రబాబును గట్టిగా మందలించాలని, అసలు నిజాలు బయటపెట్టాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న దౌర్భాగ్య ఘటనలపై దృష్టి సారించేందుకు ఈ లేఖ రాస్తున్నానని, తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత, సమగ్రత, ప్రతిష్టకు కోలుకోలేని నష్టం వాటిల్లిందని ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వేంకటేశ్వరుడికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది హిందూ భక్తులు ఉన్నారని, ఈ సున్నితమైన పరిస్థితిని జాగ్రత్తగా నిర్వహించకపోతే, ఈ అబద్ధం చాలా హాని కలిగిస్తుందని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.

టీటీడీ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలు ప్రచారం చేశారని వైఎస్ జగన్ మండిపడ్డారు, తిరుమల ఆలయంలో ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ఉందని, నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని, దానికి బదులు తిరుమల జంతు కొవ్వును వాడారని ఆరోపించారు. లడ్డూల తయారీలో ఈ ప్రసాదం కోట్లాది మంది హిందువుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని జగన్ గుర్తు చేశారు. టీటీడీ పవిత్రతను పునరుద్ధరించాలని లేఖలో కోరిన జగన్, సున్నితమైన అంశాన్ని జాగ్రత్తగా హ్యాండిల్ చేయకపోతే చాలా తీవ్రమైన, విస్తృత పరిణామాలుంటాయన్నారు.

కొత్త ప్రభుత్వం పనితీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్న జగన్, ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను కూడా పెట్టలేకపోయిందని పేర్కొన్నారు.

చంద్రబాబు సమర్థతపై ప్రజల్లో నమ్మకం పోయిందని జగన్ ధ్వజమెత్తారు. వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే.. తిరుమల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్తున్నారని జగన్ ఆరోపించారు. 6 నెలలకు ఓసారి ఈటెండరింగ్ ద్వారానే నెయ్యి కొనుగోళ్లు జరుగుతాయని, నెయ్యి కొనుగోళ్లపై దశాబ్దాలుగా ఇలాగే జరుగుతోందన్నారు. ప్రమాణాలకు తగ్గట్టు నెయ్యి లేకపోతే.. ట్యాంకర్లను వెనక్కి పంపడం గతంలో చాలాసార్లు జరిగిందని ప్రధాని మోదీకి రాసిన లేఖల్ జగన్ పేర్కొన్నారు.

# ప్రాయశ్చిత్త దీక్ష చెయ్యాల్సింది చంద్రబాబు

### అంబటి రాంబాబు



**విశ్వంభర, తాడేపల్లి :** పవన్ కాదు.. అసత్య ఆరోపణలు చేసిన చంద్రబాబు దీక్ష చేయాలని సెటైర్లు పేల్చారు అంబటి రాంబాబు. పవన్ ఎందుకు దీక్ష చేస్తున్నాడో అర్థం కావట్లేదని..దీక్షలను కూడా రాజకీయాల కోసం వాడుతున్నారని ఆగ్రహించారు. భగవంతుడుని అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేయటానికి చంద్రబాబు సిద్ధమేనని పేర్కొన్నారు. జగన్ అధికారంలో లేనపుడు లడ్డూ కల్తీ జరిగితే జగన్ కు ఏం సంబంధం అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్, పురంధరేశ్వరీ మూకుమ్మడి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అందరూ కలిసి ఆరోపణలు చేసినంత మాత్రాన అవాస్తవాలు వాస్తవాలు గా మారవు... అసత్య ఆరోపణలు చేసిన చంద్రబాబు దీక్ష చేయాలని ఆగ్రహించారు. టీటీడీ లడ్డూ ప్రసాదం మీద ఆరోపణల ద్వారా రాజకీయ. ప్రయోజనం పొందే ప్రయత్నం చేస్తున్నారని.. ఆధారాలు లేకుండా చంద్రబాబు లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ఆరోపణలు చేస్తు న్నారని ఫైర్ అయ్యారు. దాడులు చేయటం ద్వారా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## ఏకపక్షంగా నీటిని కిందికి వదిలారు

### ప్రధానికి మమత లేఖ



**కోల్‌కతా:** దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (డీవీసీ) డ్యాముల నుండి నీటి విడుదల విషయంలో కేంద్రం తీరుపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర జల కమిషన్ ప్రతినిధులు, జల్‌శక్తి శాఖ, కేంద్రం కీలక నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకున్నాయని ప్రధాని మోదీకి రాసిన రెండో లేఖలో సీఎం మమత ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయాలతో సంబం ధం లేకుండా అనేకమార్లు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని ప్రధానికి తెలిపారు. దీనివల్ల ఇటీవల బెంగాల్‌లో 5 లక్షల మంది వరద ముంపునకు గురయ్యారని, ముంపు బాధితులను ఆదుకునేందుకు కేంద్రం నిధులు కేటాయించి, వాటిని విడుదల చేయాలని కోరారు.

# రికార్డులు బద్దలు కొట్టిన అశ్విన్



**విశ్వంభర, క్రిడావిభాగం :** భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్ట్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన అశ్విన్.. పలు రికార్డులను నమోదు చేశాడు. బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లతో చెలరేగిన అశ్విన్.. మొత్తం 522 వికెట్లతో వెస్టిండీస్ దిగ్గజం కోట్నీ వాల్ష్(519)ను వెనక్కినెట్టాడు. టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ముత్తయ్య మురళీధరన్(800), షేన్ వార్న్(708), జేమ్స్ అండర్సన్(704), అనిల్ కుంబ్లే(619), స్టువర్ట్ బ్రాడ్(604), మెక్‌గ్రాత్(563), నాథన్ లయన్(530) అశ్విన్ కంటే ముందున్నారు. మరో 9 వికెట్లు తీస్తే ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లయన్‌ను కూడా అశ్విన్ ధాటేస్తాడు.

**డబ్ల్యూటీసీలో తొలి బౌలర్‌గా..**

ఇక వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో అత్యధిక సార్లు ఐదు అంతకంటే ఎక్కువ వికెట్లు సాధించిన బౌలర్‌గా కూడా అశ్విన్ రికార్డు సాధించాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో మొత్తం 11 సార్లు 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ క్రమంలో నాథన్ లయన్(10)ను అతను అధిగమించాడు. ఈ జాబితాలో అశ్విన్(11), లయన్(10)తో పాటు కమిన్స్(8), బుమ్రా(7), హాజిల్ వుడ్(6) టీమ్ సౌథీ(6) ఉన్నారు.

**కుంబ్లే రికార్డ్ ..**

భారత్ తరఫున నాలుగో ఇన్నింగ్స్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గానూ అశ్విన్ రికార్డ్ సాధించాడు. ఇప్పటి వరకు అతను నాలుగో ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 99 వికెట్లు తీసాడు. ఈ క్రమంలో అనిల్ కుంబ్లే 94 వికెట్ల ఘనతను అధిగమించాడు.
భారత్ తరఫున ఐదు వికెట్ల ఘనత సాధించిన అత్యధిక వయస్కుడిగా కూడా అశ్విన్ రికార్డ్ సాధించాడు. ప్రస్తుతం అశ్విన్ వయసు 38 ఏళ్ల ఏడు రోజులు. ఈ క్రమంలో 69 ఏళ్ల క్రితం విను మన్కడ్ నెలకొల్పిన ఈ రికార్డును అశ్విన్ అధిగమించాడు.

**షేన్ వార్న్ రికార్డ్ సమం..**

టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్న రెండో బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. మొత్తం 101 టెస్ట్‌ల్లో అశ్విన్ 37 సార్లు ఐదు వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఈ జాబితాలో ముత్తయ్య మురళీధరణ్(67) అగ్రస్థానంలో ఉండగా.. రెండో స్థానంలో షేన్ వార్న్, అశ్విన్ కొనసాగుతున్నారు. షేన్ వార్న్ 143 టెస్ట్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.

# భారత్ రికార్డ్.. తొలిసారి రెండు స్వర్ణాలు




**విశ్వంభర, క్రిడావిభాగం :** ఒలింపిక్స్ తరహాలో జరిగే ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో భారత్ డబుల్ ధమాకా మోగించింది. 45వ చెస్ ఒలింపియాడ్‌లో అబ్బాయిలు స్వర్ణంతో చరిత్ర సృష్టించిన కాసేపటికే అమ్మాయిల బృందం కూడా పసిడితో రికార్డు నెలకొల్పింది. ఫైనల్ రౌండ్‌లో అజెర్‌బైజాన్ టీమ్‌పై గెలుపొంది.. ఈ టోర్నీ చరిత్రలో దేశానికి తొలిసారి స్వర్ణం అందించింది. ద్రోణవల్లి హారిక, ఆర్. వైశాలి. దివ్యా దేశ్‌ముఖ్, వంతికా అగర్వాల్, తానియా సచ్‌దేవ్ బృందం చెస్ ఒలింపియాడ్‌లో పసిడితో నవశకానికి నాంది పలికింది. 44వ ఒలింపియాడ్‌లో కాంస్యానికే పరిమితమైన అమ్మాయిలు ఈసారి సంచలన ఆటతో పసిడి వెలుగులు విరజిమ్మారు.
బుడాపెస్ట్‌లో జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్ విభాగంలో భారత పురుషుల బృందం చరిత్ర సృష్టించింది. ఆదివారం నల్ల పావులతో ఆడిన గ్రాండ్‌మాస్టర్ డి. గుకేశ్(D.Gukesh) రష్యా ఆటగాడు వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై అద్భుత విజయంతో దేశానికి బంగారు పతకం సాధించి పెట్టాడు. టోర్నీ ఆసాంతం గుకేశ్‌తో పాటు అర్జున్ ఎరిగేసి, ఆర్ ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతీ, పీ హరికృష్ణ, శ్రీనాథ్ నారాయణన్(కెప్టెన్)లతో కూడిన బృందం అద్భుతంగా రాణించింది. రెండేండ్లకు ఓ సారి జరిగే ఈ టోర్నీలో 2022 లోకాంస్యంతో సరిపెట్టుకున్న భారత్‌కు ఈసారి స్వర్ణం దక్కడం గమనార్హం. 2014లోనూ ఇండియా కంచు మోత మోగించింది.

# చరిత్ర సృష్టించిన టీమిండియా

## 92 ఏళ్ల టెస్టు క్రికెట్ హిస్టరీలో ఇదే తొలిసారి

**విశ్వంభర, క్రిడావిభాగం :** చెన్నై టెస్టులో బంగ్లాదేశ్‌పై టీమిండియా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఏకంగా 280 పరుగుల తేడాతో గెలిచింది. ఈ గెలుపుతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో 10తో ఆధిక్యంలో నిలిచింది. 8 నెలల సుదీర్ఘ విరామం తర్వాత టెస్ట్ క్రికెట్ ఆడిన టీమిండియా... విజయంతో రెడ్ బాల్ ఫార్మాట్‌ను ప్రారంభించింది.
టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు ఇదే తొలి టెస్ట్ మ్యాచ్ కాగా.. ఈ విజయంపై అతను సంతోషం వ్యక్తం చేశాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా 6 పదాల్లోనే తన సంతోషాన్ని పంచుకున్నాడు. ఇందుకు సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. భారత విజయానికి సంబంధించి ఇన్‌స్టా వేదికగా రెండు స్టోరీలు పంచుకున్న గౌతమ్ గంభీర్.. మైదానంలోకి అడుగుపెడుతున్న ఆటగాళ్ల ఫొటోను ఒకటి.. ఆట మధ్యలో ఆటగాళ్లు సమావేశమైన మరో ఫొటోను వాటికి జత చేశాడు. రెండింటికి 'అద్భుతమైన ఆరంభం.. వెల్‌డన్ బాయ్స్'అనే క్యాప్షన్ ఇచ్చాడు.
515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ 234 పరుగులకే కుప్పకూలింది. రవిచంద్రన్ అశ్విన్(6/88) ఆరు వికెట్లతో బంగ్లా పతనాన్ని శాసించాడు. బంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో(127 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు.
158/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేశ్ 62.1 ఓవర్లలోనే కుప్పకూలింది. భారత బౌలర్లలో అశ్విన్‌తో పాటు జడేజా(3/58) మూడు వికెట్లు తీసాడు. బుమ్రాకు ఓ వికెట్ దక్కింది.
భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌటవ్వగా.. బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే కుప్పకూలిన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌లో అశ్విన్(113), రవీంద్ర జడేజా(86) సత్తా చాటితే.. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా(4/50) నిప్పులు చెరిగాడు.
రెండో ఇన్నింగ్స్‌ను టీమిండియా 287/4 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ ( 176 బంతుల్లో, 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 119 నాటౌట్), రిషభ్ పంత్ (128 బంతుల్లో, 13 ఫోర్లు, 4 సిక్సర్లతో 109) శతకాలతో రాణించారు. ఈ గెలుపుతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భారత్ 10తో ఆధిక్యంలో నిలిచింది.



ఈ విజయంతో భారత్ చారిత్రాత్మక రికార్డును సొంతం చేసుకుంది. 92 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో తొలిసారి మొత్తం ఓటముల సంఖ్యను విజయాల సంఖ్య అధిగమించింది. బంగ్లాదేశ్‌పై దక్కింది భారత్‌కు 179వ విజయం.. కాగా 178 మ్యాచ్‌ల్లో టీమిండియా ఓటములను మూటగట్టుకుంది. కాగా టెస్ట్ ఫార్మాట్‌లో భారత్ ఇప్పటివరకు మొత్తం 581 మ్యాచ్‌లు ఆడింది.
1932లో సీకే నాయుడు కెప్టెన్సీలో భారత్ మొట్టమొదటి టెస్ట్ మ్యాచ్‌ను ఆడింది. ఆ మ్యాచ్‌లో 158 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత ఒక్కసారి కూడా ఓటముల కంటే అధికంగా విజయాలు నమోదు కాలేదు. ఎల్లప్పుడూ ఓటముల సంఖ్యే అధికంగా ఉంటూ వచ్చాయి. 92 ఏళ్ల ఈ సుదీర్ఘ నిరీక్షణకు బంగ్లాదేశ్‌పై విజయం రూపంలో తెరపడింది. కాగా టెస్టుల్లో ఓటముల సంఖ్య కంటే విజయాలు ఎక్కువ సాధించిన జట్ల జాబితాలో భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ కూడా ఉన్నాయి.

**టెస్టుల్లో ఓటముల కంటే విజయాలు ఎక్కువ సాధించిన జట్లు ఇవే...**

1. ఆస్ట్రేలియా: విజయాలు 414, ఓటములు 232
2. ఇంగ్లండ్: విజయాలు 397, అపజయాలు 325
3. దక్షిణాఫ్రికా: గెలుపులు 179, ఓటములు 161
4. ఇండియా: విజయాలు 179, అపజయాలు 178
5. పాకిస్థాన్: విజయాలు 148, ఓటములు 144.

# దులీప్ ట్రోఫీ విజేతగా ఇండియా ఏ

- మయాంక్ అగర్వాల్ జట్టుదే టైటిల్




**విశ్వంభర, క్రిడావిభాగం :** దులీఫ్ ట్రోఫీ 2024 ఇండియా- ఏ జట్టు కైవసం చేసుకుంది. టోర్నీలో 12 పాయింట్లతో ఇండియా- ఏ జట్టు అగ్రస్థానంలో నిలిచి టోర్నీ విజేతగా నిలిచింది. 9 పాయింట్లతో ఇండియా- సీ జట్టు రన్నరస్‌గా నిలిచింది. అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో చివరి రౌండ్ మ్యాచ్‌లు ఆదివారం ముగిశాయి. ఇండియా ఏ జట్టు 132 పరుగులతో ఇండియా సీ జట్టుపై, ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో ఇండియా- బీ జట్టుపై విజయం సాధించాయి. ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ బ్యాట్స్‌మెన్ అజేయ శతకం చేసిన రిక్కీభుయ్ (56, 119) అర్ధ సెంచరీ, సెంచరీ చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.
ఇండియా ఏతో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారుడు సాయిసుదర్శన్ సెంచరీ సాధించాడు. ఇండియా సీ-తో జరిగిన మ్యాచ్‌లో ఏ జట్టు క్రీడాకారుడు శాశ్వత్ రావత్ (124, 53) సెంచరీ, అర్ధసెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఇండియా సీ జట్టు క్రీడాకారులు అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద సీరిస్‌గా(16 వికెట్లు, 41 పరుగులు) నిలిచాడు. టోర్నీ విజేత ఇండియా-ఏ జట్టుకు ఏసీఏ కార్యదర్శి సానా సతీష్‌బాబు విన్నర్స్ కప్‌ను అందజేశారు. రన్నర్స్‌కు మంత్రి పయ్యావుల కేశవ్ కప్‌ను అందజేశారు. స్టైకర్ ఆఫ్ ది సిరీస్‌కు మంత్రి పయ్యావుల కేశవ్, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌కు సంబంధించి ఏ గ్రౌండ్‌లో ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్, బి గ్రౌండ్‌లో ఏసీఏ అతిథి ఆర్. వి.ఎస్.కె. రంగారావ్ క్రీడాకారులకు చెక్కులను అందజేశారు.
ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు భారీ విజయం సాధించింది. ఓవర్‌నైట్ స్కోర్ 244/5తో ప్రారంభించిన ఇండియా డీ జట్టు 305 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తెలుగుతేజం రిక్కీ భుయ్ అజేయ శతకం సాధించాడు. టోర్నీలో రిక్కీ భుయ్ రెండో సెంచరీ ఇది. చివరి మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లోనూ రిక్కీభుయ్ అర్ధ సెంచరీ సాధించిన విషయం విధితమే. 124 బంతులు ఎదుర్కొన్న రిక్కీ భుయ్ 15 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో 119 పరుగులతో అజేయంగా నిలిచాడు. దీంతో ఇండియా డీ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకుని ఇండియా బీ జట్టు ముందు 373 పరుగులు లక్ష్యాన్ని ఉంచింది.
373 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో దిగిన ఇండియా బీ జట్టు..ఇండియా డీ జట్టు బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే ధాటికి విలవిల్లాడింది. వీరిద్దరూ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో బీ జట్టుప విరుచుకుపడ్డారు. అర్ష్‌దీప్ సింగ్ 11.2 ఓవర్లలో 40 పరుగులిచ్చి 6 వికెట్లు, ఆదిత్య థాకరే 11 ఓవర్లలో 59 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. దీంతో ఇండియా బీ జట్టు 22.2 ఓవర్లలో కేవలం 115 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా డీ జట్టు 257 పరుగుల భారీ తేడాతో బీ జట్టుపై గెలుపొందింది.

**ఇండియా ఏ జట్టు విజయం:**

ఇండియా ఏ తో జరిగిన మ్యాచ్‌లో సీ జట్టు క్రీడాకారులు సాయి సుదర్శన్ సెంచరీ వృథా అయ్యింది. ఓవర్‌నైట్ స్కోర్ 270/6తో ప్రారంభించిన ఇండియా ఏ జట్టు మరో 16 పరుగులు జోడించి డిక్లేర్డ్ చేసింది. దీంతో ఇండియా సీ జట్టు ముందు 350 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. భారీ పరుగుల చేధనలో ఏ బౌలర్ల ధాటికి సీ జట్టు క్రీడాకారులు నిలువలేకపోయారు. 81.5 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయ్యింది ఇండియా సీ జట్టు. ఆ జట్టులో సాయిసుదర్శన్ ఒంటిరి పోరాటం చేశాడు. 206 బంతుల్లో 12 బౌండరీల సహాయంతో సాయిసుదర్శన్ 111 పరుగులు చేశాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 44(5 ఫోర్లు)
వైశాక్ 17, ఇషాన్ కిషన్17 మినహా మిగితా వారు రెండంకెల స్కోర్ కూడా దాటలేకపోయారు. ఇండియా ఏ జట్టు బౌలర్లలో ప్రసిద్‌కృష్ణ 3, తనుష్ కొటియన్ 3, అకిబ్‌ఖాన్2, సామ్స్ ములానీ వికెట్ తీసుకున్నారు. దీంతో ఇండియా ఏ జట్టు 132 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముగింపు కార్యక్రమంలో ఏసీఏ కౌన్సిలర్ డి.గౌర్ విష్ణు, గేమ్ డెవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ ఎం.ఎస్.కుమార్, కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బీసీసీఐ రిటెన్షన్ పాలసీ 4+2!

**విశ్వంభర, క్రిడావిభాగం :** మరికొన్ని నెలల్లో జరగనున్న ఐపీఎల్ మెగా వేలం కోసం బీసీసీఐ పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఫ్రాంచైజీలతో చర్చలు జరిపి వారి నుంచి పలు అభిప్రాయాలు సేకరించింది. అయితే ఈ మేగా వేలానికంటే ముందు అందరి దృష్టి బీసీసీఐ అనౌన్స్ చేయనున్న రిటెన్షన్ పాలసీపైన పడింది.
క్రీడా వర్గాల సమాచారం ప్రకారం బీసీసీఐ ఈ పాలసీ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతీ టీమ్‌కు నలుగురు ప్లేయర్ల రిటెన్షన్‌తో పాటు రెండు ఆర్‌టీఎమ్(రైట్ టు మ్యాచ్) కార్డ్స్‌ను అందజేయాలని బోర్డు డిసైడ్ అయినట్లు సమాచారం. ఇందులో భాగంగా అనామక ఆటగాళ్లను కూడా ఐపీఎల్‌లోకి తీసుకోవాల్సి ఉంటుంది.
క్లుప్తంగా చెప్పాలంటే, ప్రస్తుతం జట్టులో ఉన్న ఆరుగురు ప్లేయర్లను ఆయా ఫ్రాంచైజీలు అంటిపెట్టుకోవచ్చు. అయితే నలుగురిని నేరుగా రిటైన్ చేసుకుంటే, మరో ఇద్దరిని మాత్రం వేలంలో ఆర్‌టీఎమ్ కింద తిరిగి కొనుగోలు చేసుకోవచ్చు. ఈ రూల్ ప్రస్తుత జట్ల ప్రధాన ఆటగాళ్లను కంటిన్యూ చేసేందుకు ఉపయోగపడనుంది.
రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా ఆయా జట్లు తమ మార్క్యూ ఆటగాళ్లతో పాటు ఎమర్జింగ్ స్టార్స్, అనామక ప్లేయర్లను కూడా భాగం చేయాల్సి ఉంటుంది. అయితే, ముగ్గురు ఆటగాళ్ల రిటెన్షన్ గురించి కూడా చర్చ జరగ్గా, నలుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునే వెసులుబాటుకే మెజార్టీ ఫ్రాంచైజీలు ఓటు వేసినట్లు తెలుస్తోంది. ఇది కుదరకపోతే ముగ్గురు ఆటగాళ్ల రిటెన్షన్‌తో పాటు మిగతా ముగ్గురిని ఆర్‌టీఎమ్ కార్డ్స్ ద్వారా తీసుకోవాలన్న డిమాండ్ కూడా ఫ్రాంచైజీలు బీసీసీఐ ముందు ఉంచిందట. అందుకే ఈ నలుగురి రిటెన్షన్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.




4+2 రిటెన్షన్ పాలసీని చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్, ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్‌కు కలిసొచ్చే అంశం కానుంది. తమ జట్టులోని మెయిన్ ప్లేయర్స్‌ను ఈ ఐదు టీమ్స్ అంటిపెట్టుకునే ప్లాన్స్‌లో ఉన్నాయి. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ లాంటి జట్లకు మాత్రం ఈ పాలసీ అంతగా ఉపయోగపడకపోవచ్చని విశ్లేషకుల మాట.
అయితే పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా నష్టపోనున్నాయని తెలుస్తోంది. సరైన టీమ్ కాంబినేషన్ లేమితో సతమతమవుతున్న ఈ రెండు జట్లు మెగా వేలం ద్వారా అయినా తమ టీమ్‌ను ఈ సారి బలపరుచుకోవాలని అనుకున్నాయి. కానీ బీసీసీఐ తీసుకోనున్న ఈ నిర్ణయం వారికి గట్టి దెబ్బ తగిలించేలా ఉన్నట్లు తెలుస్తోంది.

# మారుతి వ్యాగన్‌ఆర్ వాల్ట్జ లిమిటెడ్ ఎడిషన్ లాంచింగ్..

**రూ.5.65 లక్షల నుంచి ప్రారంభం..!**

**విశ్వంభర, బిజినెస్ :** ఇటీవలి కాలంలో కార్లు కొనుగోలు చేసే వారి సంఖ్య పెరిగిపోతుందని చెప్పొచ్చు. ఒకప్పటితో పోలిస్తే ధరలు తగ్గడం.. మధ్యతరగతి వర్గానికి కూడా అందుబాటులో ఉండటంతో.. కొనుగోళ్లు పెరిగాయి. రూ. 4 లక్షలు, 5 లక్షల ప్రారంభ ధరతో కూడా మంచి ఫీచర్లతో కార్లు మార్కెట్లోకి విరివిగా వస్తున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ కంపెనీలు కూడా పోటాపోటీగా ఫేమస్ మోడల్ కార్లను లాంఛ్ చేస్తున్నాయి. దేశంలోనే కార్ మేకర్లలో అగ్రగామిగా పేరొందిన మారుతీ సుజుకీ.. ఇప్పుడు లిమిటెడ్ ఎడిషన్‌లో వ్యాగన్‌ఆర్ రేంజ్ వాల్ట్జ మోడల్ విడుదల చేసింది. చాలా తక్కువ ధరలోనే.. అదిరే ఫీచర్లతో దీనిని తీసుకురావడం విశేషం. ఈ మోడల్ పట్ల ఆసక్తి ఉన్న వారు.. దగ్గర్లోని డీలర్స్ వద్ద అడ్వాన్స్ బుకింగ్స్ చేసుకోవాలని కోరుతోంది కంపెనీ. త్వరలోనే డెలివరీలు ప్రారంభం అవుతాయని చెప్పింది.
ఇప్పటికే మారుతీ వ్యాగన్‌ఆర్ భారత్‌లో అత్యధికంగా అమ్ముడవుతున్న మోడళ్లలో రెండో స్థానంలో ఉండగా.. కొత్త కారుకు కూడా మంచి డిమాండ్ ఉంటుందని భావిస్తోంది. సరిగ్గా దేశంలో దసరా, దీపావళి పండగ సీజన్లో కొత్త మోడల్ కారును లాంఛ్ చేయడం వెనుక కూడా ఇదే కారణం ఉందని తెలుస్తోంది. ఈ వ్యాగన్‌ఆర్ వాల్ట్జ ఎక్స్ షోరూం ప్రారంభ ధర రూ. 5.65 లక్షల్లోనే అందుబాటులో ఉందని సంస్థ ప్రకటించింది.
బడ్జెట్లో ఉన్న ఇతర లైనప్స్‌తో పోల్చితే ఇది తక్కువే అని చెప్పొచ్చు. ఇది లిమిటెడ్ ఎడిషన్ ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్స్‌తో పాటుగా కొత్త ఫీచర్లను అప్‌గ్రేడ్ చేసి తీసుకొచ్చింది. ఈ సరికొత్త ఎడిషన్‌ను LXi, VXi, ZXi వేరియంట్లలో కొనుగోలు చేసేందుకు వీలుంది. ఫ్రంట్ క్రోమ్ గ్రిల్, వీల్ ఆర్చ్ క్లాడింగ్, బాడీ సైడ్ మోల్డింగ్, ఫాగ్ ల్యాంప్స్ వంటి సరికొత్త ఫీచర్లతో అందుబాటులోకి వచ్చింది. క్యాబిన్లోనూ కొత్త ఇంటీరియర్ స్టైలింగ్ కిట్ ఉంది.




ముఖ్యంగా సరికొత్త డిజైనర్ ఫ్లోర్ మ్యాట్స్, సీట్ కవర్స్ అందించారు. రివర్స్ పార్కింగ్ కెమెరా, టచ్ స్క్రీన్ మ్యూజిక్ సిస్టమ్, సెక్యూరిటీ సిస్టమ్, స్పీకర్లు కూడా ఉన్నాయి. సేఫ్టీ పరంగా చూసినట్లయితే ఏబీఎస్‌తో పాటు డ్యూయెల్ ఎయిర్‌బ్యాగ్స్, ఈఎస్‌సీ, ఈబీడీ, హిల్ హోల్డ్ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. హ్యాచ్‌బ్యాక్ 1.0 లీటర్, 1.2 లీటర్ k సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌తో లభిస్తుంది. 66 Bhp, 8.9 mm టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ స్పెషల్ ఎడిషన్ సీఎన్‌జీ వేరియంట్లో కూడా అందుబాటులో ఉంది. ఇక మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ మోడల్స్ కూడా తక్కువ ధరల్లోనే అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ మంచి మైలేజీ వస్తుందని చెప్పొచ్చు. పెట్రోల్ మాన్యువల్ వేరియంట్స్ లీటర్‌పై 24.35 కి.మీ. మైలేజీ, పెట్రోల్ AMT వేరియంట్ అయితే లీటర్‌కు 25.19 కి.మీ. మైలేజీ అందిస్తుంది.





# అరుదైన ఘనత సాధించిన మెగాస్టార్

## తొలి యాక్టర్‌గా గిన్నీస్ రికార్డ్

**అమీర్‌ఖాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చిరంజీవి**

**నేనెప్పుడూ ఊహించనిది..**

**డ్యాన్స్ మీదున్న ఆసక్తి వల్లే గిన్నీస్ రికార్డ్: చిరంజీవి**

విశ్వంభర, హైదరాబాద్: నాలుగు దశాబ్దాలకుపైగా తెలుగుతోపాటు భారతీయ ప్రేక్షకులను అలరిస్తూ ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్నాడు చిరంజీవి. సినీ కెరీర్‌లో మెగాస్టార్‌గా కోట్లాదిమంది అభిమానులతోపాటు ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నాడు. తాజాగా చిరంజీవి ఖాతాలో మరో మణిమకుటం చేరిపోయింది. చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడు. నాలుగు దశాబ్దాలకుపైగా తెలుగుతోపాటు భారతీయ ప్రేక్షకులను అలరిస్తూ ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై తనదైన ముద్ర వేసుకున్నాడు చిరంజీవి . సినీ కెరీర్‌లో మెగాస్టార్‌గా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకోవడంతోపాటు ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నాడు. తాజాగా చిరంజీవి ఖాతాలో మరో మణిమకుటం చేరిపోయింది. చిరంజీవి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నాడు.డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పాడు చిరంజీవి. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడు చిరు.150కిపైగా సినిమాల్లో నటించి వందలాది ఐకానిక్ సాంగ్స్‌లో తన మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ యాక్టర్లలో టాప్‌లో నిలిచి టాక్ ఆఫ్ ది ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీగా నిలిచాడు. డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పాడు చిరంజీవిఆదివారం జరిగిన ఈవెంట్‌లో బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి (డ్యాన్సర్/ యాక్టర్‌గా) అవార్డును అందుకున్నాడు.

చిరు

గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాడు. 150కిపైగా సినిమాల్లో నటించి వందలాది ఐకానిక్ సాంగ్స్‌లో తన మెస్మరైజింగ్ డ్యాన్స్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ యాక్టర్లలో టాప్‌లో నిలిచి టాక్ ఆఫ్ ది ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీగా నిలిచాడు. చిరంజీవి 46 ఏండ్ల సినీ కెరీర్‌లో 156 సినిమాలు, 537 పాటలు, 24వేల డ్యాన్సింగ్ మూమెంట్స్‌తో మ్యాజిక్ క్రియేట్ చేసిన అరుదైన నటుడిగా రికార్డు నమోదు చేశాడు.

**విశ్వంభరలో బిజీ**

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం తన 156వ సినిమాగా విశ్వంభర చేస్తున్నారు. సోషియో ఫ్యాంటసీ మూవీగా ఇది రూపొందుతోంది. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ తుది దశకు చేరినట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి సరసన త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ విన్నర్ ఎంఎం కీరవాణి ఈ మూవీకి సంగీతం అందిస్తున్నారు.

విశ్వంభర

చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా 2025 జనవరి 10వ తేదీన విడుదల చేయనున్నట్టు గతంలోనే వెల్లడించింది మూవీ టీమ్. అందుకు తగ్గట్టే ఈ సినిమా షూటింగ్ చకచకా సాగుతోంది. ముఖ్యమైన సీక్వెన్స్‌ల చిత్రీకరణ ఇప్పటికే పూర్తయినట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్ కూడా అధికంగానే ఉండనుంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. చాలా ఏళ్ల తర్వాత చిరంజీవి సోషియో ఫ్యాంటసీ మూవీ చేస్తుండటంతో క్రేజ్ భారీగా నెలకొంది. విశ్వంభర అప్‌డేట్స్ కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఎదురుచూస్తున్నారు.

### ఈ ఏడాదే పద్మ విభూషణ్

దేశ రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్‌ను మెగాస్టార్ చిరంజీవి ఈ ఏడాదే అందుకున్నారు. సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరటంతో పాటు చిరూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వీటికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మ విభూషణ్ ఇచ్చింది. గతంలో పద్మ భూషణ్ అందుకున్న మెగాస్టార్.. ఈ ఏడాది విభూషణ్ కూడా స్వీకరించారు. ఇప్పుడు.. గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లోనూ చోటు దక్కించుకుంటున్నారు.

### నేనెప్పుడూ ఊహించనిది.. డ్యాన్స్ మీదున్న ఆసక్తి వల్లే గిన్నీస్ రికార్డ్

అవార్డు అందుకున్న సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. డ్యాన్స్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలు అందరితో షేర్ చేసుకున్నాడు. నేను ఊహించనిది ఈ ఈవెంట్ ఇంత గ్లామర్‌గా మెమెరబుల్‌గా ఉందంటే కారణం నా మిత్రుడు అమీర్‌ఖాన్. ధన్యవాదాలు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నేనెప్పుడూ ఊహించనిది. గిన్నీస్ బుక్‌కు మనకు ఏం సంబంధమనే ఆలోచన ఉంటుంది కదా సహజంగా.. నాకలాంటి ఆలోచన ఏం లేదు. అలాంటిది.. ఎదురుచూడనట్వంటి గొప్ప గౌరవం ఇవాళ నా సినీ ప్రస్థానంలో తారసపడినందుకు ఆ భగవంతుడికి.. దానికి కారణభూతులైన నా దర్శకనిర్మాతలు, అభిమానులకు ఎప్పుడు రుణపడి ఉంటానన్నాడు. నాకు నటన కంటే కూడా డ్యాన్స్ మీదున్న ఆసక్తి ఈ రోజు ఈ అవార్డ్ వచ్చేలా చేసిందా అని నాకనిపిస్తుంటుంది. ఎందుకంటే నేను నటనకు శ్రీకారం చుట్టేకంటే ముందు డ్యాన్స్‌కు ఓనమాలు దిద్దానేమోననిపిస్తూ ఉంటుంది. నా చిన్నప్పుడు మా చుట్టూన్నవాళ్లను ఎంటర్‌టైన్ చేయడం కోసం అప్పట్లో ఉండే వివిధ భారతి, రేడియో సిలోన్ (శ్రీలంక రేడియో స్టేషన్ ) కానీ.. వీటిలో వచ్చే తెలుగు పాటలు మాకు ఇన్‌స్పిరేషన్. అప్పట్లో ఆర్థికంగా గ్రామ్‌ఫోన్, టేప్ రికార్డర్ కానీ ఉండే పరిస్థితి లేదు. ఒక్కోసారి రేడియోలో పాటలు ఎప్పుడొస్తాయని అందరూ ఎదురుచూసేవారు. రాగానే శంకర్ బాబును పిలవండి.. డ్యాన్స్ చేస్తాడు.. మనల్ని అలరిస్తాడని వాళ్లంతా ఉత్సాహంగా ఉంటే.. నేను ప్రోత్సాహంగా తీసుకొని డ్యాన్స్ చేస్తుండేవాడినంటూ చెప్పుకొచ్చాడు చిరంజీవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# నేడే కార్తీ సత్యం సుందరం తెలుగు ప్రీ రిలీజ్

కోలీవుడ్ స్టార్ యాక్టర్లు కార్తీ , అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం మెయ్యళగన్ . 96 ఫేం ప్రేమ్ కుమార్ సీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదల చేస్తుండగా.. సెప్టెంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది కార్తీ టీం. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ మూవీ తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సెప్టెంబర్ 23న నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ షురూ కానుంది. కార్తీ, అరవింద్ స్వామితోపాటు చిత్రయూనిట్ ఈవెంట్‌లో సందడి చేయనున్నారు. ఈ చిత్రాన్ని హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సూర్య- జ్యోతిక రాజశేఖర్




కర్పూరసుందరపాద్యన్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. నిర్మిస్తుండగా.. రాజ్ కిరణ్, శ్రీదివ్య, స్వాతి, దేవదర్శిణి, జయప్రకాశ్, శ్రీరంజిని ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి 96 ఫేం గోవింద్ వసంత సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. తమిళంలో సెప్టెంబర్ 27న విడుదలవుతోంది.

# ఓటీటీలోకి 'బాలు గాని టాకీస్'

తెలుగు ఓటీటీ వేదిక ఆహా మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో మన ముందుకు వచ్చింది. ఇప్పటికే కొత్త పోరడు, భామ కలాపం, కలర్ ఫొటో వంటి చిత్రాలను తెరకెక్కించిన ఈ సంస్థ తాజాగా మరో ఇంట్రెస్టింగ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆహా సమర్పణలో వస్తున్న తాజా చిత్రం బాలు గాని టాకీస్ . ఈ సినిమాకు విశ్వనాథన్ ప్రతాప్ దర్శకత్వం వహిస్తుండగా.. శివ రామ చంద్రవరపు , శరణ్య శర్మ హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ ప్రకటించారు. అక్టోబరు 4 నుంచి ఈ మూవీ ఆహాలో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు ప్రకటించింది.





# ఓజీ డైరెక్టర్, థమన్‌తో శింబు

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ . సాహో ఫేం సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఓజీ నుంచి గ్లింప్స్ వీడియో లాంచ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది.ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. శ్రియారెడ్డి కీ రోల్‌లో నటిస్తోంది. థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా ఇప్పుడొక ఆసక్తికర స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డైరెక్టర్ సుజిత్, మ్యూజిక్ డైరెక్టర్ థమన్‌తో కోలీవుడ్ స్టార్ హీరో శింబు ఉన్న స్టిల్ ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.ఇంతకీ శింబు ఇలా ప్రత్యక్షమవడం వెనక కారణమేంటనుకుంటున్నారా..? తాజా సమాచారం ప్రకారం ఓజీలో శింబు పాట పాడాడు. తాజా ఫొటోతో ఓజీ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చేశారంటూ నెట్టింట చర్చ నడుస్తోంది. ఇదే నిజమైతే పవన్ కల్యాణ్ పాటకు శింబు వాయిస్ ఇవ్వడం మాత్రం మూవీ లవర్స్‌కు పండగే అని చెప్పాలి. ప్రపంచాన్ని నాశనం చేసే ముందు.. అబ్బాయిలు.. అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ చేసిన స్టిల్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. సుజిత్ 50 శాతం యాక్షన్, 50 శాతం ఎమోషన్స్ ఉండేలా ఓజీ పాత్రలను డిజైన్ చేశాడని.. ఓజీ ప్రపంచాన్ని మీరెవరూ ఊహించలేరంటూ శ్రియా రెడ్డి ఓ చిట్‌చాట్‌లో కామెంట్స్ చేసిందని తెలిసిందే. ఈ చిత్రానికి రవి కే చంద్రన్ సినిమాటోగ్రాఫర్ కాగా.. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్.

శ్రద్ధాంజలి



కీ॥ శే॥ రంగా ప్రకాష్ గుప్త గారు
మరణం: 12-09-2024
మీరు మాపై చూపిన ప్రేమ, ఆప్యాయతలు మా భవిష్యత్తును నిర్మించిన మీ కృషి మా మనస్సులో ఎప్పటికీ నిలిచే ఉంటాయి. కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించి మా భవితకు బంగారు బాటలు వేసి అకాల మరణంతో అనంతలోకాలకు వెళ్ళిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
భార్య: రంగ పద్మ
కుమారులు - కోడళ్ళు: రంగ ప్రదీప్ - రాధిక, రంగ సందీప్
కూతురు - అల్లుడు: బెల్దె సౌజన్య - బెల్దె సత్యనారాయణ
మనవళ్లు: రంగ త్రిశాంక్, బెల్దె ధనుష్ సాయి
మనవరాళ్లు: రంగ శ్రేష్ఠ, బెల్దె సహస్ర
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com